షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 317 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 3 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 317 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 3 October 2024 PAGES : 8 PRICE : 5/-

### తిరుమల వెంకన్నను దర్శించుకున్న

# పవన్ కళ్యాణ్



- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
- స్వామి వారికి ప్రత్యేక పూజలు..
- వారాహి డిక్లరేషన్ ను శ్రీవారి పాదాల ఉంచిన పవన్ కళ్యాణ్
- మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నదాన కేంద్రంలో అన్న ప్రసాదం స్వీకరణ

**తిరుమల**

సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు బుధవారం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుని దీక్ష విరమించారు. 11 రోజులపాటు సాగిన ఆయన దీక్షలో భాగంగా ఇటీవల చోటు చేసుకున్న కొన్ని పరిణామాల నేపథ్యంలో సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత భుజాలకెత్తుకుని ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రికి అలిపిరి నుంచి మెట్ల మార్గం ద్వారా తిరుమల చేరుకున్న పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో తన ఇద్దరు కుమార్తెలు ఆద్య కొణిదెల, పలీనా అంజని కొణిదెలలతో కలసి మహాద్వారం ద్వారా ఆలయంలోకి - మిగతా3లో




## ఈనెల 10న ఏపీ మంత్రివర్గ సమావేశం

- నూతన మద్యం పాలసీ, మూడు సిలిండర్ల పంపిణీ, పీ-4 కార్యక్రమం అమలుపై చర్చ
- అమరావతి రాజధాని పున: నిర్మాణం తదితర అంశాలపై తీర్మానం
- పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

# చెత్త పన్ను రద్దు

- చెత్త పన్నుపై సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం..
- "చెత్త మీద పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నాం
- వచ్చే క్యాబినెట్‌లో పెట్టి ఆదేశాలు ఇస్తాం..
- ప్రతిఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధించాలి.
- స్వచ్ఛాంధ్రప్రదేశ్ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్లింది.
- బందర్ పోర్టును రాజధాని పోర్టుగా అభివృద్ధి చేస్తాం
- నగరంలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి కనిపిస్తోంది
- గత వైసీపీ పాలకులు పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు



**కృష్ణా/మచిలీపట్నం**

ఏపీలో చెత్త పన్నుపై ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. చెత్త పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. "చెత్త మీద పన్నును పూర్తిగా రద్దు చేస్తున్నాం.. వచ్చే క్యాబినెట్‌లో పెట్టి ఆదేశాలు ఇస్తాం.. అధికారులు కూడా చెత్త పన్నును ఇకపై వసూలు చేయవద్దు" అంటూ సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం నాడు మచిలీపట్నంలో స్వచ్ఛ సేవ ప్రజావేదిక సభలో పాల్గొన్న సీఎం ఈ మేరకు ప్రకటన చేశారు. గ్రామ పంచాయతీల్లో సాలిడ్ వేస్ట్ సెంటర్లను గతంలో తాము ఏర్పాటు చేశామని.. - మిగతా3లో



## ఢిల్లీలో డ్రగ్స్ కలకలం

- రూ. 2వేలకోట్ల విలువైన కొకైన్ సీజ్
- పక్కా సమాచారం మేరకు స్పెషల్ టీం సౌత్ ఢిల్లీలో దాడులు
- నిందితుల నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను స్వాధీనం
- ఇద్దరి నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం



## లడ్డూ వివాదానికి మతం రంగు పూయడం సరికాదు

- లడ్డూ అంశంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేయాలని సుప్రీంకోర్టు అన్నట్టుగా ఉంది
- లడ్డూ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తును తొలుత కాంగ్రెస్ కోరిందన్న షర్మిల
- ఈ అంశానికి మతం రంగు పులుముతున్నారని మండిపాటు
- విశాఖలో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న షర్మిల



## సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెన్ లేదు..

- వారికి దిశానిర్దేశం చేసిన వైసీపీ అధినేత..
- ఇక నుంచి రాష్ట్రంలో దూసుకెళ్లాలన్న జగన్
- స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి
- విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి అటకెక్కాయి.
- బాబు మోసాలు ప్రజలు గుర్తించారు
- మన పార్టీకి లక్షలమంది కార్యకర్తలు, కోట్లమంది అభిమానులు ఉన్నారు
- వారంతా పార్టీ మీద అధారపడి ఉన్నారు
- వీరందర్నీ మన పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురావాలి.
- అనుబంధ విభాగాల నేతలతో మాజీ సీఎం జగన్

**అమరావతి**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం లో వైసీపీ పార్టీ అనుబంధ సంఘాలతో మాజీ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి అనుబంధ సంఘాల నేతలకు దిశానిర్దేశం చేశారు. ఏపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలని వారిని - మిగతా3లో

### తుఫాను నష్టంతో

# మాకేంటి

## ఇన్సూరెన్స్ కంపెనీల తిరకాసు

- వరదల్లో నష్టపోయిన ప్రజల్ని ఆదుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కొన్ని సంస్థలు మాత్రం విపత్తులో లాభాలను వెదుక్కుంటున్నాయి.
- వరదల్లో మునిగిపోయిన వాహనాలను ఇన్సూరెన్స్ ఎగ్గొట్టడంతో పాటు కారు చౌకగా వాహనాలను దళారులు దక్కించుకునేలా షోరూమ్‌లు, ఇన్సూరెన్స్ కంపెనీలు కుమ్మక్కయ్యాయి.



**విజయవాడ**

విజయవాడ వరదల్లో నష్టపోయిన ప్రజల్ని ఆదుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే కొన్ని సంస్థలు మాత్రం విపత్తులో లాభాలను వెదుక్కుంటున్నాయి. దళారులతో కలిసి అందిన కాడికి దోచుకోడానికి ఎత్తులు వేస్తున్నాయి. వరదల్లో మునిగిపోయిన వాహనాలను ఇన్సూరెన్స్ ఎగ్గొట్టడంతో పాటు కారు చౌకగా వాహనాలను దళారులు దక్కించుకునేలా షోరూమ్‌లు, ఇన్సూరెన్స్ కంపెనీలు కుమ్మక్కయ్యాయి. రవాణా శాఖ చూసి చూడనట్టు వ్యవహరిస్తుండటంతో ఈ దోపిడీ యథేచ్ఛగా - మిగతా3లో




## గిరిజన సమాజం సంక్షేమం, అభ్యున్నతికి కృషి

- 'ధరి ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్'ను ప్రారంభించిన ప్రధాని
- సుమారు 63 వేల గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయి
- 5 కోట్లకు పైగామంది లబ్ధి పొందుతారు
- భగవాన్ బిర్సా ముండా పుట్టిన నేల నుంచి ఈ పథకం ప్రారంభం కావడం ఆనందంగా ఉంది
- 40 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభం కానున్నాయి

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు

- పది రోజులపాటు జరిగే మహోత్సవాలకు సుమారు 13నుంచి 15లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం
- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగు నీరు, వాహనాల పార్కింగ్, ఇతర సౌకర్యాలు సహా పటిష్ట ఏర్పాట్లు
- పది రోజులపాటు జరిగే ఉత్సవాల్లో అమ్మవారు 10అవతారాల్లో భక్తులకు కనువిందు చేయనున్నారు.



# సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెన్ లేదు

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. వైసీపీ అనుబంధ నూతన సంఘాలు, వాటి జిల్లా అధ్యక్షులను ఇటీవల వైసీపీ అధినేత నియమించారు. ఈ మేరకు రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పార్టీ బలపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాలు ఇకపైన యాక్టివ్ పనిచేయాలని జగన్ ఆదేశించారు.

**పథకాలు అటకెక్కాయి..**

ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ.." ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటైన 4 నెలల్లోనే వారిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెనూ లేదు. స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి. విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి అటకెక్కాయి. ఆస్పత్రుల అభివృద్ధి, ఆరోగ్యశ్రీ, రేషన్ డోర్ డెలివరీ, వాలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా పోయింది. వ్యవసాయం సహా అన్ని రంగాల్లో పరిపాలన కుప్పకూలింది. విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం తిరోగమనంలో చెందుతోంది. సీఎం చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఏపీలో



రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోంది. వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడం లేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు. విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం. ఎన్యుమరేషన్‌ను సరిగ్గా చేయలేకపోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తమకు నచ్చిన వారికి మాత్రమే డబ్బులు ఇస్తున్నారు.

**దేవుడికే కోపం తెప్పిస్తున్నారు..**

వైసీపీ బాగుంటేనే మనమంతా బాగుంటాం. పార్టీలో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత. నేను కేవలం మీ అందరి ప్రతినిధిని మాత్రమే. వైసీపీ మనందరిదీ అన్న విషయాన్ని గుర్తించుకోండి. పార్టీ కోసం కష్టపడే వారికి, ఆ ప్రక్రియలో నష్టపోయిన వారికీ పూర్తిగా అండగా ఉంటాం. వారికే ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. క్షేత్రస్థాయి నుంచి వైసీపీని మరింత బలోపేతం చేద్దాం. దేశంలో అత్యంత బలమైన పార్టీగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. మనకు లక్షల మంది కార్యకర్తలు, కోట్ల మంది అభిమానులు ఉన్నారు. ఏపీలో పరిపాలన ఘోరంగా ఉంది. అందుకనే ప్రజల్ని డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెరమీదకి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా నేను చెప్పాల్సిన అవసరం లేదు. వీళ్ల పనులతో దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాలు మొదలుపెట్టా. గ్రామాల వరకూ అనుబంధ విభాగాల నిర్మాణం జరగాలి. పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకూ కదలిక రావాలి. ప్రజల తరపున పోరాటాల్లో చురుగ్గా ఉండాలి" అని చెప్పారు.

# చెత్త పన్ను రద్దు

-మొదటిపేజీ తరువాయి

అయితే చెత్తను తీసుకుపోవడం మానేసి, షెడ్లకు సొంతానికి వాడుకున్నారని ఆరోపించారు. వైసీపీ నేతల ముఖానికి వేసి ఊరంతా తిప్పితే బుద్ధి వచ్చేదని విరుచుకు పడ్డారు. "ఉదాత్తమైన మనసుతో షెడ్‌లు పెడితే... కేంద్రం డబ్బులు ఇచ్చింది. వాటిని కూడా ఇష్టం వచ్చినట్లు చేసి నిధులు లేకుండా చేశారు. కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు రెండు మాత్రం పని చేస్తున్నాయి. మిగతా అన్ని ప్లాంట్లు పనికి రాకుండా చేశారు. రోడ్ల మీద చెత్త ఉండేందుకు వీలు లేదు.. ఎన్ని ప్లాంట్లు అయినా పెడతాం. చెత్త నుంచి కరెంటు తయారీ ప్లాంట్లను పునరుద్ధరిస్తాం. ప్రతిఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి.. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధించాలి. గాంధీ జయంతిన 2029 కి ఏపీ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తయారు కావాలని మనం సంకల్పం చేయాలి" అంటూ సీఎం పిలుపునిచ్చారు.

**వారి సేవలు గొప్పవి...**

మొన్న విజయవాడలో వచ్చిన వరదలలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు చాలా గొప్పవని కొనియాడారు. బుడమేరు గండ్లు పూడ్చకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి భారీగా వరద నీరు వచ్చిందన్నారు. విజయవాడ మొత్తం అతలాకుతలం అయ్యే పరిస్థితికి వచ్చిందన్నారు. ఆరేడు అడుగుల నీరు రోడ్లపైనా, ఇళ్లల్లో నిలిచిందని... నీరు పోయే పరిస్థితి లేక.. పై నుంచి వస్తున్న నీటితో తల్లడిల్లామని తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు తీవ్రంగా శ్రమించామన్నారు. లక్షలాది మంది ప్రజలకు అవసరమైన సేవలు అందించామన్నారు. ప్రజల కోసం బురదలో నడిచానని, ప్రొక్లైనర్ ఎక్కా.. వరద నీటిలోకి వెళ్లామని వెల్లడించారు. ప్రజలకు అన్ని సదుపాయాలు అందించి, వరద నీరు పంపాకే తాను బయటకు వచ్చినట్లు తెలిపారు.

**మనసున్న ప్రతీ ఒక్కరూ...**

"నా ఆలోచనలకు తగ్గట్లుగా స్వచ్ఛ సేవకులు అద్భుతంగా పని చేశారు. డ్రైనేజీ, మురుగు నీరు కలిసి పోయి గందరగోళంగా మారింది. కార్మికులు, సేవకుల కారణంగా అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలను వారు కాపాడారు. చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని ప్యాకేజీ బాధితులకు ఇచ్చాం. ప్రతి ఇంటికి 25 వేలు రూపాయలు ఇవ్వడం దేశంలోనే తొలిసారి. కష్టాలు, విపత్తులు వస్తే.. మనవతా దృక్పథంతో ఆలోచన చేయాలి. ద్విచక్ర వాహనాలకు, ఆటోలకు పది వేలు ఇచ్చాం. మొదటి అంతస్తులో ఉన్న వారికి కూడా పది వేలు ఇచ్చాం. ఈ ప్రభుత్వం అందించిన సాయంతో.. వరద బాధితులు నేడు ధీమాగా ఉన్నారు. వరద బాధితుల కోసం రూ.450 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందించడం కూడా ఒక చరిత్ర. నా జీవితంలో ఇంత సాయం గతంలో ఎన్నడూ చూడలేదు. మనసున్న ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి సాయం చేశారు" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

**భావితరాలకు ఆదర్శనం...**


"నేడు మహాత్మాగాంధీ సేవలును గుర్తు చేసుకుని నివాళులు అర్పిస్తున్నాం. ఆయన స్ఫూర్తితో స్వచ్ఛత కార్యక్రమానికి అందరూ ప్రాధాన్యత ఇవ్వాలి. చల్లపల్లి ప్రసాద్ వంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలి. మన ఆరోగ్యం బాగుండాలంటే.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే. సేవా భావంతో పని చేసే వారిని మనం అభినందించాలి. మహాత్మాగాంధీ మంచి చేశారు కాబట్టే.. నేటికీ ఆయనను మననం చేసుకుంటున్నాం. అహింసా సిద్ధాంతంతో పోరాటం చేసి స్వాతంత్ర్యం తెచ్చారు. ఆయన సిద్ధాంతం భావితరాలకు కూడా ఆదర్శం. ప్రజా హితమైన ఆలోచనలతో అందరూ ముందుకు వెళ్లాలి. ఆనాడే స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన వ్యక్తి గాంధీజీ. ఈ ప్రాంతంలో పుట్టిన పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించారు. నేటికీ అదే మువ్వెన్నెల జెండా రెపరెపలాడుతోంది. స్వతంత్ర భారతావనికి ఊతమిచ్చి. ఉద్యమ బాట పట్టిన ప్రాంతమిది. నేడు కొంతమంది మంది స్వార్థపరులు స్కూల్స్‌ను కూడా కబ్జా చేసే పరిస్థితికి వచ్చారు" అని మండిపడ్డారు.

**మెడికల్ కాలేజీకి పింగళి వెంకయ్య పేరు..**

"హిందూ జాతీయ కళాశాలను ప్రభుత్వం తీసుకుని అభివృద్ధి చేస్తుంది. కృష్ణా పత్రిక ముట్నూరి కృష్ణారావు, జెండా కర్ర తోట నరసయ్య, బోగరాజు పట్టాభిసీతారామయ్య వంటి వారు ఈ ప్రాంతం నుంచి వచ్చారు. పింగళి వెంకయ్య పేరుతో మెడికల్ కాలేజీకి పేరు పెడతామని హామీ ఇస్తున్నా. భావితరాలకు మనం ఇచ్చే స్ఫూర్తి దేశాన్ని ముందుకు తీసుకుపోతుంది. ఈ కార్యక్రమం నా మనసుకు చాలా దగ్గరగా ఉండే కార్యక్రమం. గతంలో క్లీన్ అండ్ గ్రీన్ పెట్టి, నెలలో రెండో శనివారం అందరూ పాల్గొనేలా చేశాం. చెట్లు నరికేయడం, చెత్త రోడ్ల మీద వేయడం వంటివి ఇటీవల చూశాం. ప్రధాని మోడీ స్వచ్ఛ భారత్‌కు శ్రీకారం చుట్టారు. ఆయన దూర దృష్టికి అందరూ అభినందించాల్సిన అవసరం ఉంది. 140కోట్ల భారత దేశ జనాభా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మనం తాగే నీరు, తినే తిండిపై మన ఆరోగ్యం ఆధారపడుతుంది. ఆ రోజు మోడీ పది మంది ముఖ్యమంత్రులతో సబ్ కమిటీ వేశారు. స్వచ్ఛ భారత్ సబ్ కమిటీకి నేనే ఆనాడు ఛైర్మన్‌ను. స్వచ్ఛ సేవకులను గుర్తించి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించాం. ఆ రిపోర్టు నేటికీ పని చేస్తుంది.. అమలు అవుతుంది. 2015 లో ఏపీలో స్వచ్ఛ భారత్‌కు మనమే శ్రీకారం చుట్టాం. పార్కులు అభివృద్ధి చేశాం. రోడ్ల వెంట చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం తెచ్చాం. 2019 నుంచి ఈ రాష్ట్రంలో చెత్త పేరుకు పోయింది.. చెట్లు నరికేశారు. చెత్త వద్దే పిల్లులు ఆడుకుంటే. వారి ఆరోగ్యం పరిస్థితి ఏమిటి. చెత్త నుంచి కరెంటును తయారు చేసి, సంపదను సృష్టించే కార్యక్రమం చేశాం. చెత్తపై అవసరమైతే మళ్లీ రీ సైక్లింగ్ కూడా మేము చేశాం. స్వచ్ఛాంధ్రప్రదేశ్ స్ఫూర్తితో మనం ముందుకు వెళ్దాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**త్వరలోనే అన్ని వ్యవస్థలనూ గాడిలో పెడతా**

"స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. గత వైసీపీ పాలకులు పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని సీఎం ఆరోపించారు. నగరంలో ఎక్కడ



చూసినా చెత్తా చెదారం పేరుకుపోయి కనిపిస్తోందని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేర్చారని, కానీ దాని ప్రక్షాళనకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తొలగించాలంటే కనీసం రెండు, మూడేళ్లు పడుతుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం చేసిన ఈ పనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే అన్ని వ్యవస్థలనూ గాడిలో పెడతామని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."బందర్ పోర్టు పనులను ఆకస్మిక తనిఖీ చేశాం. 3669 పీపీ మోడల్‌లో 2025 అక్టోబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటివరకూ రూ.885కోట్ల పనులు మాత్రమే జరిగాయి. డెవలపర్‌ని పిలిచి డెడ్ లైన్ పెడతా. పోర్ట్ పనులు పూర్తి చేయకపోతే చర్యలు ఉంటాయి. ప్రాజెక్టుకు ఇంకా 36.30ఎకరాలు ఇవ్వాల్సి ఉంది. ఈ విషయాన్ని కలెక్టర్‌కు చెప్పాం. పోర్ట్ ఫైనల్ ప్రాజెక్టుకు 3,696 ఎకరాలు అవసరం. ఇది పూర్తయితే మచిలీపట్నం వేగంగా అభివృద్ధి చెందుతుంది. అమరావతికి దగ్గరగా ఉండే ఓడరేవు ఇది. రాజధానిగా పోర్టుగా దీన్ని అభివృద్ధి చేస్తాం. తద్వారా అన్ని ప్రాంతాలకూ మంచి జరుగుతుంది. ఇసుక కొరత ఉందని చెప్పారు. ఫాస్ట్ ట్రాక్‌లో ఇవ్వాలని చెప్పాం. పరిశ్రమలకు ఇక్కడ అవకాశం ఇస్తే ఎగుమతులు పెరుగుతాయి.

అనేక అవకాశాలు పరిశీలించి ఇక్కడ పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. మంచి పోర్టుగా అభివృద్ధి చేసి చూపుతాం. మచిలీపట్నం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. గతంలో నేనే ఈ ప్రాజెక్టు ప్రారంభించా. మళ్లీ వాళ్లు మొదలుపెట్టి పనులు ఆపేశారు. ఈసారి బందర్ పోర్టు పూర్తి చేసి చూపుతాం. ఎంతోమంది ఈ ఓడరేవు కోసం పెద్దపెద్ద ఉద్యమాలు చేశారు. ప్రస్తుతం నాలుగు బెర్తులు ఉన్నాయి. పెంచాల్సిన అవసరం ఇప్పుడు లేదు. అవసరమైతే భూ సమీకరణ మళ్లీ చేపడతాం. బందర్ ఓడరేవు, రైల్వే లైన్, జాతీయ రహదారిలతో మచిలీపట్నం రూపు రేఖలు మారిపోతాయి. జనవరి నాటికి పి-4 అమల్లోకి తెస్తాం. ప్రభుత్వ ఆస్తులను గత ప్రభుత్వం దోచుకుంది. వాటిపై విచారణ చేసి స్వాధీనం చేసుకుంటాం. ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం తీసుకుని అభివృద్ధి చేస్తుంది" అని తెలిపారు.

# తుఫాను నష్టంతో మాకేంటి... ఇన్సూరెన్స్ కంపెనీల తిరకాసు

-మొదటిపేజీ తరువాయి

సాగుతోంది. వరదల్లో మునిగిపోయిన కార్లను కారుచౌకగా కొట్టేయడానికి విజయవాడలో ఇన్సూరెన్స్ కంపెనీలు, కార్ల షోరూమ్‌లు కుమ్మక్కయ్యాయి. బుడమేరు వరదలతో సెప్టెంబర్ 1 నుంచి 12వ తేదీ వరకు పలు ప్రాంతాల్లో వేలాది వాహనాలు నీటి ముంపుకు గురయ్యాయి. వీటిలో ద్విచక్ర వాహనాలకు రూ.3వేలు, ఆటోలకు రూ.10వేలు పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. కార్లు, రవాణా వాహనాలు, గూడ్స్ క్యారియర్లకు మాత్రం పరిహారం ప్రకటించలేదు. వరదల్లో వ్యక్తిగత వాహనాలతో పాటు కమర్షియల్ వాహనాలు కూడా భారీ సంఖ్యలో వరద ముంపుకు గురయ్యాయి. వరదలు తగ్గు ముఖం పట్టిన తర్వాత వాహనాలను షోరూమ్‌లకు తీసుకెళ్లిన యజమానుల్ని అందిన కాడికి దోచుకోడానికి అయా షోరూమ్‌లు ప్రయత్నిస్తున్నాయి. సంక్షోభం సమయంలో కూడా వ్యాపార అవకాశాలను వెదుక్కుంటూ లాభపడేందుకు ప్రయత్నిస్తున్నారు. వాహనాల బీమా మొత్తాన్ని తగ్గించడం, ఫుల్ డామేజ్ పేరుతో వాహనాలను కారు చౌకగా దక్కించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొత్త వాహనాలతో పాటు, ఇంకా ఈఎంఐలు పూర్తిగా చెల్లించని వాహనాలను కారు చౌకగా దక్కించుకోడానికి గుంటూరు నుంచి ముఠాలు విజయవాడలో తిరుగుతున్నాయి. నగరంలోని కార్ షోరూమ్‌లతో ఒప్పందాలు చేసుకుని వరదల్లో మునిగిన కార్లకు భారీగా అంచనాలు రూపొందిస్తున్నాయి. బయట ఒకటి రెండు లక్షల ఖర్చుతో వరదల్లో మునిగిన వాహనాలను పూర్వపు స్థితికి తెచ్చే అవకాశం ఉన్నా భారీగా అంచనాలు రూపొందిస్తున్నారు. కారు మోడల్‌ను బట్టి ఇన్సూరెన్స్ వచ్చే మొత్తాన్ని తక్కువ చేసి చూపిస్తున్నారు. కారు రిపేర్‌కు అయ్యే ఖర్చు కంటే ఇన్సూరెన్స్‌లో తక్కువ ధర వస్తుందని మాటలతో మభ్య పెడుతున్నారు. వీటికి సంబంధించి అంచనాలను అధికారికంగా మంజూరు చేయడం లేదు. రిపేర్ చేయడం కంటే కారును వదిలేసుకోవడం ఉత్తమం అని సలహా ఇస్తున్నారు. ఇలా కొత్ కారు త లేదు, పాతదని లేదు... నీటిలో కారు మునిగితే కాటాకు వేసేయడమేనని మాయ మాటలు చెప్పి వాటిని దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. విజయవాడలోని అన్ని కార్ల షోరూమ్‌లలో ఇదే దందా నడుస్తోంది. 2019లో కొనుగోలు చేసిన హ్యుండాయ్ కంపెనీ కారు మరమ్మతులకు రూ.నాలుగున్నర లక్షల అంచనాలు వేసిన షోరూమ్ ఇన్సూరెన్స్ మూడు లక్షలు మాత్రమే వస్తుందని దాని బదులు కారును వదిలేసుకోవడం ఉత్తమం అని సలహా ఇచ్చారని ఓ బాధితుడు తెలిపారు. వరదల్లో మునగడానికి వారం రోజులు ముందు కొనుగోలు చేసిన వాహనానికి రిజిస్ట్రేషన్ కాలేదని వేధించారని మరో కారు యజమాని వాపోయాడు. విజయవాడలోని సుజుకీ నెక్సా, మహీంద్రా, కియా, టాటా, హ్యుండాయ్, టయోటా ఇలా అన్ని కంపెనీల షోరూమ్‌లలో వరదల్లో మునిగిన వాహనాలను ఇలాగే చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాహనాల ఇన్సూరెన్స్ విషయంలో ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నా, మరమ్మతుల కంటే వాటిని డిస్పోజ్ చేసేలా యజమానులపై ఒత్తిడి చేస్తున్నాయి. వరదల్లో మునిగిన కార్లను వాటి యజమానులు వదులుకుంటే షోరూమ్‌లకు కొత్త వాహనాలను విక్రయించడానికి వీలవుతుంది. వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసే ముఠాలు సెకండ్ హ్యాండ్‌లో విక్రయించుకునేందుకు వీలవుతుంది. ఇన్సూరెన్స్ కంపెనీలకు, కార్ల షోరూమ్‌లకు మళ్లీ కొత్త వ్యాపారానికి అవకాశం దక్కుతుంది. దీంతో సెకండ్ హ్యాండ్ కార్ల ముఠాలు, షోరూమ్‌లు, ఇన్సూరెన్స్ కంపెనీలు కుమ్మక్కై వరదల్లో పాడైన కార్లతో లాభపడేందుకు ప్రయత్నిస్తున్నాయి. ప్రభుత్వం వీటిని కట్టడి చేయడంలో ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో ఈ ముఠాలు పేట్రెగి పోతున్నాయి. వాహనాలను ఫుల్ డామేజ్ కింద కంపెనీలకు ఇచ్చేస్తే వాటిని స్క్రాప్ కింద నమోదు చేయాల్సి ఉంటుంది. ఇక్కడే షోరూమ్‌లు తెలివిగా వ్యవహరిస్తున్నాయి. వాటిని మరొకరి పేరుతో ట్రాన్స్‌ఫర్ చేస్తే ఎంతో కొంత లాభం వస్తుందని మభ్యపెడుతున్నారు. వారి మాటలు నమ్మిన వారు వాహనాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేస్తున్నారు.

## ఈనెల 10న ఏపీ మంత్రివర్గ సమావేశం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ఈనెల 10న జరుగనుంది. ఈ సమావేశంలో నూతన మద్యం పాలసీ, మూడు సిలిండర్ల పంపిణీ, పీ-4 కార్యక్రమం అమలు, చెత్త పన్ను రద్దు, జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు, పోలవరం నిర్మాణంపై కీలక చర్చ జరిగే అవకాశముంది . అమరావతి రాజధాని పున: నిర్మాణం తదితర అంశాలపై తీర్మానం చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, చీఫ్ సెక్రటరీ, ఉన్నతశాఖాధికారులు పాల్గొననున్నారు. ఈ కేబినెట్‌లో మరో పదిరోజుల్లో దసరా ఉత్సవాలు జరుగనున్న దృష్ట్యా రాష్ట్ర ప్రజలకు తీపి కబురును అందించేందుకు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## లడ్డూ వివాదానికి మతం రంగు పూయడం సరికాదు

**విశాఖపట్నం :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని నగరంలో ఉన్న గాంధీ విగ్రహానికి నివాళు లర్పించేందుకు ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విశాఖకు వచ్చారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో షర్మిలకు కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ విషయంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే.. ఈ వ్యవహారాన్ని కేంద్రం దర్యాప్తు చేయాలని అన్నట్టుగా ఉందన్నారు. తిరుమల లడ్డూ విషయంలో సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని అందరికంటే ముందు కాంగ్రెస్ పార్టీ అడిగిందన్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని గవర్నర్‌ను కూడా కలవడం జరిగిందన్నారు.



చీఫ్ జస్టిస్ కూడా లడ్డూ విషయాన్ని సుమోటోగా స్వీకరించాలని కాంగ్రెస్ పార్టీ లేఖ రాయడం జరిగిందని తెలిపారు. సుప్రీంకోర్టు కూడా తమతో పాటు ఏకీభవిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ లడ్డూ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయం చేయొద్దని కాంగ్రెస్ పార్టీ ముందే చెప్పిందన్నారు." ఒకరేమో శాంతి పూజలు అంటున్నారు.. మరొకరేమో పశ్చాత్తాప దీక్షలంటున్నారు.. ఇంకొకరేమో ప్రక్షాళన పూజలు అంటున్నారు.. ఇలా ఒక్కొక్కరు ఒక్కొక్క పేరు పెట్టుకొని ఈ విషయానికి మతం రంగు పూస్తున్నారు ఇది సరికాదు" అంటూ వైఎస్ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

గాంధీజీకి నివాళులు..

కాగా... ఎయిర్‌పోర్టు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న షర్మిలను అక్కడ ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన దీక్షలో షర్మిల పాల్గొన్నారు. కాగా.. నగరంలో గాంధీ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నారు. పార్టీలకు అతీతంగా నేతలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తిరుమల వెంకన్నను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

-మొదటిపేజీ తరువాయి

ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో స్వామి వారి దర్శనానికి వెళ్లిన పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక పూజలు చేసి వారాహి డిక్లరేషన్ ని స్వామి వారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీ రంగనాయకుల మండపంలో వేద పండితులు శ్రీ పవన్ కళ్యాణ్ కి ఆశీర్వచనం చేసి స్వామి వారి చిత్రపటంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**అన్నప్రసాద స్వీకరణ**

స్వామి వారి దర్శనం అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన కేంద్రాన్ని సందర్శించారు. అన్నదాన కేంద్రంలోనూ ఆలయ అధికారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి స్వాగతం పలికారు. భక్తులకు జరుగుతున్న అన్నదాన సరళిని పరిశీలించారు. అనంతరం సామాన్య భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు.

**చిన్న కుమార్తెతో డిక్లరేషన్**

దర్శనానికి ముందు చిన్న కుమార్తె పలీనా అంజని కొణిదెలతో డిక్లరేషన్ ప్రక్రియ పూర్తి చేయించారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన పవన్ కళ్యాణ్ గారి చిన్న కుమార్తె పలీనా అంజనితో స్వయంగా డిక్లరేషన్ ఇప్పించారు. కుమార్తె మైనర్ కావడంతో తండ్రిగా పవన్ కళ్యాణ్ డిక్లరేషన్ ఫాంపై సంతకం చేశారు. పవన్ కళ్యాణ్ తో పాటు శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ , తిరుపతి, రైల్వే కోడూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు , అరవ శ్రీధర్ , ప్రముఖ సినీ దర్శకులు త్రివిక్రమ్ , కళా దర్శకులు ఆనంద సాయి స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు

**విజయవాడ:** ఇంద్రకీలాద్రిపై గురువారం ఉదయం నుంచి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. రేపట్నుంచి పది రోజులపాటు కనకదుర్గాదేవి వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు పూర్తి చేశారు. పది రోజులపాటు జరిగే మహోత్సవాలకు సుమారు 13నుంచి 15లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని ఆలయ ఈవో రామారావు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగు నీరు, వాహనాల పార్కింగ్, ఇతర సౌకర్యాలు సహా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈసారి లేజర్ షో, కృష్ణమ్మ హారతుల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నట్లు ఆయన తెలిపారు.

**15లక్షల మంది..**

ఈ సందర్భంగా ఆలయ ఈవో రామారావు మాట్లాడుతూ.." ఇంద్రకీలాద్రిపై రేపటి (గురువారం) నుంచి దసరా నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9గంటల నుంచి అమ్మవారి దర్శనం మ్మొదలవుతుంది. దసరా ఉత్సవాలకు ఇప్పటికే సర్వం సిద్ధం చేశాం. ఈ వేడుకలు రెండోసారి నిర్వహించే గొప్ప అదృష్టం అమ్మవారు, రాష్ట్ర ప్రభుత్వం నాకు ఇచ్చింది. పది రోజులపాటు జరిగే ఉత్సవాల్లో అమ్మవారు 10అవతారాల్లో భక్తులకు కనువిందు చేయనున్నారు. ఇప్పటికే భక్తుల కోసం తాగునీరు, పార్కింగ్, వైద్య సేవలు సహా పలు ఏర్పాట్లు చేశాం. ఈసారి లేజర్ షో, కృష్ణమ్మ హరతులు ఏర్పాటు చేశాం. సుమారు 13నుంచి 15లక్షల మంది భక్తులు మహోత్సవాలకు వస్తారని అంచనా వేస్తున్నాం.

**దర్శనం వేళలు..**

గురువారం ఉదయం 9గంటల నుంచి దర్శనం ప్రారంభం అవుతుంది. అయితే శుక్రవారం నుంచి ఉదయం 4లకే ప్రారంభం అవుతుంది. మహా నివేదన సమయంలో కాసేపు దర్శన విరామం ఉంటుంది. వృద్ధులు, వికలాంగులకు సాయంత్రం 4నుంచి 5వరకూ దర్శన ఏర్పాటు చేస్తున్నాం. ప్రొటోకాల్‌కు ఉదయం 8నుంచి 10వరకూ సమయాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. శివాలయం దగ్గర చైర్ లిఫ్ట్ ఏర్పాటు చేశాం. బస్సులు, కార్ల ద్వారా భక్తులు రావొచ్చు. ఖడ్గమాల ప్రత్యేక కుంకుమార్చనలు జరుగుతాయి. చండియాగం ప్రతిరోజూ 9గంటలకు నిర్వహిస్తారు. పరోక్ష సేవలు అందుబాటులో ఉండనున్నాయి. రేపట్నుంచి అంతరాలయం దర్శనాలు ఉండవు. నగరంలోని పలు ప్రాంతాల్లో రూ.300, రూ.500ల దర్శన టికెట్లు, ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేశాం. అన్ని క్యూలైన్లలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశాం. సీతమ్మ పాదాల వద్ద కేశ కండనశాల ఏర్పాటు చేశాం. 150 మరుగుదొడ్లు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సహాయంతో ఏర్పాటు చేశాం. 12వ తారీకున తెప్పొచ్చవం జరుగుతుంది. 12న పూర్ణహుతితో నవరాత్రులు ముగుస్తాయి.

**ప్రత్యేక యాప్..**

ఆలయం సహా చుట్టుపక్కల ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంటుంది. 250 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. గణపతి ఆలయం దగ్గర సమాచార కేంద్రం ఏర్పాటు చేశాం. 25లక్షల లడ్డూలు తయారు చేస్తున్నాం. మీడియా వారికీ కొండపైనే పోడియం ఏర్పాటు చేశాం. లిఫ్ట్ మార్గాలు ఉండవు. ఎగ్జిట్ మార్గాల నుంచి లోపలోకి రావడానికి అనుమతి లేదు. కట్టుదిట్టంగా బారిగేట్లు ఏర్పాటు చేశాం. ప్రతి 30మీటర్లకూ ఒక అత్యవసర ఎగ్జిట్ ఏర్పాటు చేశాం. వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం లేకుండా 17మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేశాం. ఉచిత ప్రసాదం ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకూ ఉంటుంది.

## జంకేతో భేటీ అయిన గుంటక

## రాజకీయ అనుభవాన్ని నెమరు వేసుకున్న జంకె, గుంటక



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, అక్టోబర్ 2)

వైఎస్ఆర్సిపి మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డితో బుధవారం ఆయన నివాసంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, ప్రస్తుత రీడింగ్ రూమ్ సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి తరంలో చేసిన రాజకీయాన్ని, ఈ తరం ప్రస్తుతం చేస్తున్న రాజకీయాలను చర్చించుకున్నారు. జంకె వెంకటరెడ్డి, గుంటక సుబ్బారెడ్డి గత 35 సంవత్సరాల రాజకీయంలో గౌరవంగా హుందాతనంగా రాజకీయాలను చేశామని ఆనందం పడ్డారు. ఈ భేటీలో మాజీ డిఆర్డియుసి మెంబర్ ఎమ్ఎన్ రెడ్డి, గుంటక శంకర్‌రెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం




# డీలర్ల సమస్యలు పరిష్కరించండి

## రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు వినతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 2)

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను బుధవారం ఉండవల్లిలోని స్వగృహంలో రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దివి లీలా మాధవ ఆధ్వర్యంలో పలువురు డీలర్లు కలిసి డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషణలైజేషన్ కార్డులు సమానం చేసిన తరువాత బైఫర్ కేషన్ చేయాలని విన్నవించారు. డీలర్ రూ.5,000 నుండి రూ.7,000 గౌరవవేతనంతో పాటు క్వింటల్ బియ్యానికి రూ. వరకు కమిషన్ పెంచాలని కోరారు. డీలర్స్ ద్వారా సరుకులు పంపిణి జరిగే విధ ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. డీలర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మ లోకేష్ ప్రభుత్వంతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమ అనకాపల్లి అధ్యక్షులు కొప్పాక శేషు, గుంటూరు జిల్లా ప్రధానకార్యదర్శి వరప్రసాద్, మ విభాగం ప్రధానకార్యదర్శి హేమలత, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గౌస్ భాషా (ప్రకా అనకాపల్లి నాయుడు బాబు, తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికులే సమాజంలో హీరోలు

## రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులే సమాజంలో నిజమైన హీరోలు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు వాలంటీర్ల శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం ఒంగోలు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉత్తమ పారిశుధ్య కార్మిక పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా కూడా పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



# పేద ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యం

## - రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి - డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, అక్టోబర్ 2)

పేదప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సబ్ కి యోజన సబ్కా వికాస్ కార్యక్రమం కింద బుధవారం ఉదయం కొండపి నియోజక వర్గం, మద్రిపూడి గ్రామ పంచాయతీలో జరిగిన ప్రత్యేక గ్రామ సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని, మెడికల్ క్యాంపును సందర్శించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సబ్ కి యోజన సబ్కా వికాస్ కార్యక్రమం కింద మద్రిపూడి గ్రామ పంచాయతీనీ ఎంపిక చేయడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎంపిక వలన మద్రిపూడి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. మద్రిపూడి గ్రామ ఎస్సీ కాలనీకి 15 లక్షలు, రాజుపాలెం-గంగపాలెంకు రూ.15 లక్షలు సిమెంట్ రోడ్లులు, కాలువల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా కొండమీద లక్ష్మీనరసింహం దేవస్థానం సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 4 నెలల కాలంలోనే కేవలం మద్రిపూడి గ్రామానికి రూ.80 లక్షలు మంజూరు చేయడం పట్ల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి వున్న ప్రభుత్వమని మంత్రి తెలిపారు. నియోజక వర్గ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు 18 కోట్ల రూపాయాలు మంజూరు కావడం జరిగిందన్నారు. 75 సంవత్సరాలు పైబడిన పెద్ద వారందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఈ గ్రామ అభివృద్ధికి వారి అనుభవాలను, సలహాలను తీసుకోవడమే ఈ ప్రత్యేక గ్రామ సభ లక్ష్యమని మంత్రి తెలిపారు. నేను 2014-19 టిటిడి ధర్మకర్త సభ్యులు గా ఉన్న సమయంలో రూ.25 లక్షలతో లక్ష్మీనరసింహం దేవస్థానం లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ అనుమతులు కుడా రావడం జరిగిందని మంత్రి తెలిపారు. గ్రామంలో పూర్తి స్థాయి అభివృద్ధికి కంకణబద్ధులై ఉన్నామని తెలియజేయడమైనది. మద్రిపూడి మండల కేంద్రం అయినప్పటికినీ పక్కా గ్రామ వాతావరణం నేలకొనివుందని, ఈ గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా చేయాలంటే గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ నెలలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధికంగా సామాజిక (తరువాయి 4లో...)






# దొంగతనములకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

## 106 గ్రాములు బంగారం రికవరీ డీఎస్పీ చెంచుబాబు

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, అక్టోబర్ 2)

పట్టపగలే ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి మూడు కేసులలో సుమారు 106 గ్రాముల బంగారు నగలని రికవరీ చేసినట్లు డిఎస్పీ చెంచుబాబు తెలిపారు. బుధవారం తడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. తడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కొండప్ప

4

# పేద ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యం







భద్రతా పెన్షన్‌ను 4 వేల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి అన్నారు. దీపావళికి అర్హత కలిగిన వారికి ఉచిత గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ఇచ్చిన హామీలను ఈ ఆర్థిక సంవత్సరంలోనే అమలు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. 2014-19 లో ఇల్లు నిర్మించుకొని పెండింగ్లో వున్న ఇళ్ళ బకాయిలను ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్ లో మంజూరు చేసే ఇళ్ళకు 4 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం అన్నీ కార్పోరేషన్లను నిర్వీర్యం చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో వివిధ కార్పోరేషన్ల ద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నియోజక వర్గంలో, మండలంలో ఆగిపోయిన ప్రాజెక్ట్‌లను తిరిగి చేపట్టి పూర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌ను పూర్తీ చేయవలసిన భాద్యత వుంది. మద్దిపూడి పెద్ద చెరువుతో పాటు మిగిలిన చెరువులకు నీళ్ళు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిన్న, చిన్న వాగుల పై చెక్ డ్యాంలను నిర్మించి నీటి సంరక్షణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో ఈ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వివరించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ జీ జయంతిని పురస్కరించుకొని నేడు మనం "స్వచ్ఛ భారత్ దివాస్" గా జరుపుకుంటున్నామన్నారు. మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన త్యాగాలను మనమంతా స్మరించుకోవల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా గత 15 రోజుల నుండి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి పిలుపు మేరకు స్వచ్ఛత కి బాహిదారి, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి మిత్ర హెల్త్ క్యాంప్ వంటి అనేక కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ రోజు దేశ వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించుకొనుచున్న 750 గ్రామ పంచాయతీల్లో మద్దిపూడి గ్రామం ఒకటన్నారు. ఈ రోజు జరిగిన ప్రత్యేక గ్రామ సభ లో గ్రామంలోని ముగ్గురు పెద్దలు ఈ గ్రామంలో నెలకొనివున్న సమస్యలు, ఈ గ్రామానికి ఏమేమి కావాలని అన్న వివరాలను చక్కగా వివరించడం జరిగిందన్నారు. అలాగే స్వర్ణాంధ్ర గురించి ఒక విద్యార్థి చక్కగా మాట్లాడటం జరిగిందన్నారు. వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ రోజు గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగిందో ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధికి ఏఏ చర్యలు తీసుకుంటున్నామో అలాగే మద్దిపూడి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పూజ్య బాపుజీ మహాత్మాగాంధీ స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన గొప్ప మహనీయులని వారి జయంతి సందర్భంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచించి వయోవృద్ధులే దేశానికి అవసరమైన వారని, యువత మంచి ఉత్సాహంగా వుంటారు. అదే వృద్ధుల అనుభవాలు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడేలా గ్రామ సభల్లో వారిని ఆహ్వానించి వారి అనుభవాలను, సూచనలను తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్దిపూడి గ్రామంలో జరుపుకుంటున్న ప్రత్యేక గ్రామ సభ లో వృద్ధులను ఆహ్వానించి వారి సలహాలు తీసుకోవడం గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కెల్లంపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు విజయవాడ వరద భాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కు రూ.55 వేల చెక్కును మంత్రి, జిల్లా కలెక్టర్‌కు అందజేసారు. తొలుత గ్రామానికి చెందిన వృద్ధులు రిటైర్డ్ టీచర్ లక్ష్మి నరసింహశాస్త్రి, గ్రామ మాజీ సర్పంచ్ నయోమి, స్వామీ, తదితరులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొనివున్న సమస్యలు, గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను, వివరాలను మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనిరావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డీపీఓ ఉషారాణి, డిఆర్డిఏ పిడి వసుంధర, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలు పాటిద్దాం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఒంగోలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి, ఒంగోలు నగర అధ్యక్షురాలు టి నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఒంగోలు గాంధీ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలదండల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపు మేరకు మహాత్మా బిజెపి ఫాసిస్టు వ్యతిరేక చర్యల నుండి, భారత రాజ్యాంగాన్ని భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడమని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే వెంకటకృష్ణారెడ్డి, ఒంగోలు నగర ఉపాధ్యక్షుడు తాత శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి డి సతీష్ బాబు, కార్యదర్శి బి చక్రపాణి, 9వ డివిజన్ అధ్యక్షుడు షేక్ సంధాని, 7వ డివిజన్ అధ్యక్షుడు జి సుమన్, యువజన మహిళా నాయకులు ఎస్.కె గుల్జాన్, నస్మా, బొడ్డు సతీష్ సుదర్శన్ రవి ఎస్.కె రసూల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలసి నివాళులర్పించడం జరిగింది. మహనీయులు చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ పాండురంగారావు, ఆర్ ఎస్.ఐ మాల్యాద్రి, ఆర్ఎస్ఐ అస్లాం, రైటర్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## గాంధీజి ఆశయాలు కొనసాగించాలి



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, అక్టోబర్ 2)

జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా మద్దిపూడి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి వాకా వెంకటరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజి ఆశయాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## దొంగతనములకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు



నాయుడు వారి సిబ్బంది సహకారంతో సాంకేతిక పద్ధతిలో తడలోని సుజాతనగర్ నందు ఇటీవల పట్టపగలు జరిగిన ఒక దొంగతనం కేసులో దర్యాప్తు జరిపి దొంగతనాలకు పాల్పడినటువంటి పాత నేరస్థుడైన చందక మణికంఠని గుర్తించి బుధవారం ఉదయం అతడిని పట్టుకున్నారు. ముద్దాయిని విచారించగా శ్రీ సిటీలో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడని, అతను వైజాగ్, పార్వతీపురం ఏరియాలలో దొంగతనాలు చేసి ఉన్న అనుభవంతో పై ఇండ్ల దొంగతనాలకి పాల్పడినట్లు అంగీకరించాడన్నారు. అతని వద్ద నుండి సుమారు 106 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి తెలిపారు. దొంగతనం కేసులో ముద్దాయిని పట్టుకొని రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన తడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కొండప్ప నాయుడు, వారి సిబ్బంది టీ వెంకటేశ్వర్లు, వై నాగార్జున, కే నాగరాజు, పి సుబ్రహ్మణ్యం, షేక్ సుహెల్, వై రాజేష్‌లను సూళ్లూరుపేట సిఐ అభినందించి రివార్డు రోల్ కొరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు డిఎస్పి తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులే సమాజంలో హీరోలు





ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మ గాంధీజీ స్ఫూర్తితో స్వచ్ఛమైన గ్రామాలు, పరిసరాలు ఆవిష్కృతమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వరదల సమయంలో విజయవాడ వెళ్లి పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రశంసించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరి పైనా ఉందని ఆయన అన్నారు. ఎంపీ మాగుంట మాట్లాడుతూ అహింసా, స్వచ్ఛత గాంధీజీ చూపిన మార్గాలని అన్నారు. మహాత్ముడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, జాతిపితను యువత ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత విషయంలో కేవలం మాటలు మాత్రమే కాకుండా చేతల్లో చూపిన వ్యక్తి గాంధీజీ అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా ' స్వచ్ఛత హీ సేవ ' పేరుతో పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పారిశుధ్య కార్మికులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ సమాజ ఆరోగ్యం కోసం పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్న కార్మికుల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని చెప్పారు.

అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, పీ.పీ.ఈ. కిట్లు అందించారు. ఎంపీ సూచన మేరకు కళ్లద్దాలు, టోపీలు కూడా అందిస్తామని అధికారులు ఈ సందర్భంగా ప్రకటించారు. ఉత్తమ సేవలు అందించిన 25 మంది పారిశుధ్య కార్మికులను ఈ సందర్భంగా సత్కరించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు కూడా ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. తొలుత ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను అతిథులు తిలకించారు. స్వచ్ఛతా హీ సేవా సెల్ఫీ పాయింట్లో ఫోటోలు దిగారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మహాత్ముని స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి

జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఒంగోలు గాంధీరోడ్ లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్ముని స్ఫూర్తితో జిల్లాను, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న చావిడి భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇందుకు అవసరమైన నిధులను ఎంపీ లాడ్స్ నుంచి తాను ఇస్తానని ప్రకటించారు. కాగా త్వరలోనే దీనికి సంబంధించిన సమావేశం నిర్వహిస్తానని, వచ్చే ఏడాది అక్టోబరు 2 నాటికి భవనం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం చావిడి భవనాన్ని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, తహసిల్దార్ వాసు, ఇతర అధికారులు, గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## గాండ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

గాండ్ల సంక్షేమ సంఘం కళ్యాణ మండపం ఒంగోలు నందు బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. అనంతరం అఖిల గాండ్ల తేలికల సంక్షేమ సంఘం నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి చర్చించుకున్నారు. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు తంగిళ్ళ నాగభూషణం, వరికుంట వెంకటేశ్వర్లు దాసరి నాగరాజు, ఊటుకూరి ప్రసాద్, చిట్టెంశెట్టి కృష్ణ, చిట్టెంశెట్టి శ్రీను, రోషన్ బాబు, ఊటుకూరు ప్రసాద్, వీరాస్వామి, వరికుంట సురేష్, ఫణి, మాధవి, దాసరి మాధవి, చిట్టెంశెట్టి భ్రమరాంబ, దాసరి గురుస్వామి, కార్యవర్గ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మన ఆరోగ్యాలను రక్షించే కార్మికులను గౌరవించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 2)

మన ఆరోగ్యాలను నిరంతరం రక్షించే పంచాయతీ కార్మికులను గౌరవించుకోవడం మన బాధ్యత అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పల్లెలు మంచి భవిష్యత్తుకు లోనవ్వాలని ఆకాంక్షిస్తూ 2025- 26 ప్రతి గ్రామపంచాయతీలో ప్రజల సమక్షంలో గ్రామసభలను నిర్వహించి వారి ఊర్లకు కావలసిన మౌలిక వసతులను గ్రామసభ ద్వారా చర్చించి తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపే కార్యక్రమాలను నేటి నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నికరంపల్లి, భూపతిపల్లి గ్రామపంచాయతీలలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ పదేళ్ల పూర్తయిన సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో పనిచేయు పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ

ఎమ్మెల్యే కందుల



సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రతి రోజు ఈ కార్మికులు స్వచ్ఛతా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు అంటువ్యాధులు రాకుండా, పారిశుద్ధం లోపం జరగకుండా, మన ఆరోగ్యాన్ని కాపాడుతున్న వీరిని వీరి సేవను ప్రతి ఒక్కరూ గుర్తించాలని వీరిని సన్మానించడం , గౌరవించడం మన విధి అని అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలతో నివాళులు అర్పించిన తరువాత గ్రామసభ ప్రారంభించారు. గ్రామ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఎంజీఎన్ఆర్ఇజిఎస్ గ్రామ సభల ద్వారా మీ గ్రామానికి కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేసుకొనే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెలుగొండ ప్రాజెక్టుని మన ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకొని నీటిని విడుదల చేయుటకు ఏర్పాట్లు



చేస్తున్నారన్నారు. ఆయన దృష్టిలో ఈ ప్రాంతం, వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని అన్ని జిల్లాలు సాగునీటి ఎద్దడి త్రాగునీటి ఎద్దడి నివారణకు ఆయన కృషి చేస్తున్నారన్నారు. కావున వెలుగొండ ప్రాజెక్టు వచ్చే వరకు ఈ ప్రాంత రైతులు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అనుసంధానంతో ఉద్యానవన పంటలపై దృష్టి సారించి ఆర్థికంగా బలపడాలని, రైతులు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని ఆయన తెలియజేశారు.

ఈ గ్రామ సభలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, డివిజనల్ పంచాయతీ అధికారి వై భాగ్యవతి, ఏపీవో జీవరత్నం, పంచాయతీ రాజ్ ఏఈ మోహన్ రాజ్, పంచాయతీ కార్యదర్శులు మహేశ్వర్‌రెడ్డి, హర్ష కుమార్, తదితర మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, నికరంపల్లె సర్పంచ్ గోగిరెడ్డి పార్వతమ్మ, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, గోలమారి నాసరరెడ్డి, మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజీ రామానుజులరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అందరు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చోడా సుబ్బారావు అండ్ సన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీజీ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

అహింసావాది, స్వాతంత్ర్య సమరయోధులు బాపూజీ జయంతి వేడుకలు ఒంగోలులోని సీతారామపురంలోని చోడా సుబ్బారావు అండ్ సన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చోడా శేష బ్రహ్మ చారి మాట్లాడుతూ దేశ ప్రజలు ముఖ్యంగా యువత ఆయన ఆశయాలును అనుసరించాలని ఆయన కోరారు. అహింసావాదంతో బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన గాంధీజీ వాదం నేటి పాలకులకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. గ్రామస్వ రాజ్య సాధన సమితి అధ్యక్షులు వీరభద్రాచారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణ జరగాలన్న ఆయన గ్రామస్వారాజ్య స్ఫూర్తితోనే పంచాయితీరాజ్ వ్యవస్థ స్థాపన జరిగిందని అన్నారు. ఇప్పటికే ప్రపంచంలో అహింస కు చిహ్నంగా మహాత్ముని స్మరిస్తారని వీరభద్రాచారి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామారావు, ఆంజనేయులు, నాగాచారి, ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, అక్టోబర్ 2)

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్‌విఎస్ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో గాంధీజికి నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

గాంధీ జయంతి సందర్భంగా ఒంగోలు నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత, జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయిబాబా, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, ఆర్ కె నాయుడు ముత్యాల, కార్యక్రమల కమిటీ సభ్యులు మేడిశెట్టి సుబ్బారావు, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 2వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మనాయుడు, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 10వ డివిజన్ హరీష్, 16వ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, 16వ డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ కర్రీ, జనసేన నాయకులు కాసాని వాసు, సాయి, భాను, గణేష్ బెజవాడ, రామకృష్ణ, ప్రిన్స్, క్రాంతి, గంధం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కుట్రపూరిత వైఖరి పై రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కును రక్షించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు, ఏఐటియుసి, ఏఐఎఫ్టియు ,న్యూ, ఐఎఫ్టియు సంఘాల పిలుపుమేరకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరసన దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఏ ఐటియు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, అధ్యక్షతన జరిగాయి. ఈ దీక్షలను ఆర్జెడి,ఒంగోలు అభివృద్ధి వేదిక అధ్యక్షులు గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉక్కు పరిరక్షణకు కార్మిక సంఘాలు మంచి పోరాటం చేస్తా ఉన్నాయి ఈ పోరాటానికి నా పూర్తి మద్దతు ఉంటుందని చెప్పి తెలిపారు. కేంద్రం కుట్ర పూరిత మోసంచేస్తుందన్నారు. దొడ్డి దారిన విశాఖ ఉక్కు ప్లాంట్ ను ప్రైవేటికరించాలని మోడీ ప్రభుత్వం ఆలోచిస్తుందని మోడీ ప్రభుత్వానికి సపోర్టుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాడి విశాఖ ఉక్కుని రక్షించుకోవాలని చెప్పి గోపాల్‌రెడ్డి తెలిపారు. ఒకపక్క ప్రైవేటీకరణ వద్దని గత నాలుగు సంవత్సరాల నుంచి కార్మిక సంఘాలు. రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు పోరాటాలు నిర్వహిస్తా ఉంటే ఇటీవల 4,000 మంది కార్మికులను తొలగించడం దుర్మార్గం అన్నారు. మూడు పర్నేసులు పనిచేయాల్సి ఉంటే ఒక ఫర్నేస్ పని చేస్తా ఉంది మిగతా వాటికి ముడి సరుకు లేకపోవడం, సప్లై చేయకపోవడం అనేది దొడ్డిదారిన ప్రైవేటీకరణ విధానం అని గోపాల్‌రెడ్డి ఆరోపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం యన్డీడి ఏ ప్రభుత్వానికి మద్దతుగా ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వమే జోక్యం చేసుకొని ప్రైవేటీకరణ ఆపాలని తెలిపారు. గతంలో 32 మంది బలిదానం తోటి అనేకమంది శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు రాజీనామా తోటి ఆంధ్రప్రదేశ్లో విశాఖ ఉక్కు నిర్మించుకోవడానికి పెద్ద ఎత్తున పోరాడిన సంగతి గోపాల్ రెడ్డితెలిపారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరిగితే మొత్తం రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రభుత్వ పరిశ్రమ అంటూ ఉండదని తెలిపారు. ఈ దీక్షలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, ఏ ఐ టియు సి జిల్లా అధ్యక్షులు ఎండి యాసిన్, ఏఐ ఎఫ్ టియు న్యూ జిల్లా కార్యదర్శి ఎం ఎస్ సాయి ,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఆర్ మోహన్ కార్మిక సంఘాల తరఫున మాట్లాడారు. ఈ దీక్షలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే సైదులు, టి నాగలక్ష్మి మద్దతుగా మాట్లాడటం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు దీక్షలకు మద్దతుగా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఎస్ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం అయ్యప్పరెడ్డి, సిఐటియు నగర కార్యదర్శి తంగరాల మహేష్, దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, సామ్రాజ్యం ,విజయ, బి వి రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు సర్దార్, శ్రీరాం శ్రీనివాసరావు, విద్యార్థి జేఏసీ కన్వీనర్ జగదీష్, పిడిఎస్యు రాజశేఖర్, శ్యామ్ కుమార్, ఏపీటీఎఫ్ సుబ్బారావు తదితరులు ఈ దీక్షలోకి నాయకత్వం వహించడం జరిగింది.

## గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులు









(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 2)

మన జాతిపిత గాంధీజీ 155వ జయంతి సందర్భంగా పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల అవోపా శాఖ తరపున ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఉన్న గాంధీజీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గాంధీజీ అహింసా విధానాన్ని, అహింసా విధాన అవశ్యకతను వక్తలు వివరించారు. పొదిలిలోని గవర్నమెంట్ (బాలుర) హైస్కూల్, గవర్నమెంట్ బాలికల హైస్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్, కేజీబీవీ పాఠశాలలలో నిర్వహించబడిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు డి కోటేశ్వరరావు, సెక్రటరీ పి నాగేశ్వరరావు, ట్రెజరర్ పి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ యంసిహెచ్ సుబ్బారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు యం గీతా, సెక్రటరీ యాదాల రామలక్ష్మి, ట్రెజరర్ పి సుజాత, కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తోడ్పడే పనులు మాత్రమే గుర్తించండి

### మార్కాపురం క్లస్టర్ ఏపీడి నిర్మలాదేవి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, అక్టోబర్ 2)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో సర్పంచి ఆకుమల్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభ కి ముఖ్య అతిథిగా మార్కాపురం క్లస్టర్ ఏపీడి నిర్మలాదేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం కి గ్రామా అభివృద్ధి జరిగే పనులు మాత్రమే గుర్తించాలని అదేవిధంగా రైతులకు ఉపయోగపడి పనులను గుర్తించి పనులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మంత్రు నాయక్, సర్పంచ్ ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి రాజారావు, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బాల కోటయ్య, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

జాతి పిత మహాత్మా గాంధీ 150వ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసి యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఒంగోలులో గాంధీరోడ్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యోగయ్య యాదవ్ మాట్లాడుతూ సత్యాగ్రహ మే ఆయుధంగా, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహాత్మా గాంధీ 150వ జయంతి, జై జవాన్ జై కిసాన్ అని నినదించిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు, మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా జరుపు కోవటం, 140 కోట్ల మంది భారతీయులు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. మహాత్మా గాంధీజీ పోరాటం వలనే భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని, భారతదేశం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశమని కొనియాడారు. కానీ దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించిన తర్వాత ప్రధానమంత్రిని ఎన్నుకొనే సమయంలో మహాత్మా గాంధీ గొప్ప తప్పిదం చేశారని ఎక్కువ మంది ఉద్యమకారులు, ప్రజలు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధాన మంత్రి కావటం ఖాయమని అందరూ ఆశించారన్నారు. కానీ మహాత్మా గాంధీ జవహర్ లాల్ నెహ్రూ ని తెరపైకి తెచ్చి ప్రధాన మంత్రిని చేయటం ఘోర తప్పిదం అన్నారు. ఆ రోజున సర్దార్ వల్లభాయ్ పటేల్‌ని ప్రధాన మంత్రిని చేసి ఉన్నట్లయితే ఈ రోజున భారత దేశం ప్రపంచానికి విశ్వగురువుగా ఉండి అభివృద్ధి పథంలో ముందుకెళ్ళి ప్రపంచ పటంలో భారత్ ముందు వరుసలో ఉండేదన్నారు. పటేల్ ప్రధానమంత్రి గా ఉంటే కాశ్మీర్‌లో మారణ హోమం జరిగి ఉండేది కాదన్నారు. అమాయక హిందూ ప్రజలు ప్రాణాలు కోల్పోయే వారు కాదన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎప్పుడో భారత్ అధీనంలోకి వచ్చి ఉండేదన్నారు. లౌకిక వాదం పేరుతో మన దేశంలోని కుహనా లౌకిక వాద పార్టీలు వోట్ బ్యాంక్ రాజకీయాలకు పాల్పడి మైనారిటీ ప్రజలను బుజ్జగిస్తూ మెజారిటీ ప్రజల ప్రయోజనాలను దెబ్బ తీశారన్నారు. భారతదేశాన్ని ఎక్కువ కాలం కాంగ్రెసు పార్టీ పరిపాలించడం మూలంగానే ఇంకా అనేక మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తరువాతనే దేశంలో పేదరికం తగ్గింది అని మన విదేశాంగ విధానం మూలంగా ప్రపంచ దేశాలలో భారతదేశం, నరేంద్ర మోడీ కి మంచి గుర్తింపు వచ్చిందన్నారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు నరేంద్ర మోడీ పైపు చూస్తున్నాయంటే మన విదేశాంగ విధానమే కారణమన్నారు. దేశంలోని ప్రతి కుహనా లౌకిక వాది మహాత్మా గాంధీని చంపిందెవరు అని అంటే గాడ్సే అని గట్టిగా చెబుతారు. కానీ లాల్ బహదూర్ శాస్త్రి కి విషం పెట్టి చంపింది ఎవరు అంటే మౌనమే సమాధానం వస్తుంది ఎందుకని యోగయ్య యాదవ్ ప్రశ్నించారు. ఏది ఏమైనా దేశ స్వాతంత్ర్యం కోసం ముందుండి ఉద్యమాన్ని నడిపిన మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొద్దులూరి ఆంజనేయులు, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కో కన్వీనర్ సీతా రామయ్య, మండల అధ్యక్షులు గుర్రం రంగనాథ్, గుఱ్ఱం సత్యనారాయణ, తిరుమల, శిరీష్, పెట్లూరి ప్రసాదరావు, రమేష్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అమ్మడానికి వాళ్లెవరు కొనటానికి వీళ్లెవరు




(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 2)

విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విశాఖ ప్రయివేటికరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమాలకు సంఘీభావంగా బుధవారం కంభం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో భవననిర్మాణ ఆటో యూనియన్, ముఠా పలకరిక్షా యూనియన్ సంఘాలు కలిసి కందులాపురం సెంటరులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కంభం మండల సీఐటీయూ కన్వీనర్ షేక్ అన్వర్ , కో కన్వీనర్ షేక్ ఖాజావలి మాట్లాడుతూ 2001వ సంవత్సరం నుండి విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి అప్పటినుండి ఇప్పటివరకు విశాఖ ఉక్కు ప్రయివేటి కరణకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ పట్టనట్లు ప్రవర్తిస్తున్నాయని ఇందులో భాగంగా ఈనెల ఒకటో తేది నుండి మూడవ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని వీడాలని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు దీనిని అమ్మే అధికారం ఎవరికీ లేదని విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం 12గ్రామాల ప్రజలు 25000ఎకరాలు భూమిని ఉక్కు పరిశ్రమ కోసం త్యాగంచేసారని, ఈ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవడానికి ఎన్నో పోరాటాలు చేసి 32మంది ప్రాణత్యాగం చేసారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీ మొండివైఖరి వీడకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కార్మికసంఘాలు కలిసి తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్బంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దానం,భవననిర్మాణ కార్మికులు సయ్యద్. కొత్తూరు,మహబూబ్ భాషమేస్త్రి,వెంకటేశ్వర్లు, చెన్నయ్య, పాపయ్య, ఆటో యూనియన్ గడ్డం శ్రీను, సుబ్బయ్య, అనిల్, రాజు, కిరణ్. ముఠా పలక రిక్షా కార్మికులు రసూల్, మస్తాన్, ఎన్. శ్రీను, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రోగికి ఆసుపత్రిలో పింఛన్ అందజేత



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 2)

ఎన్టీఆర్ పెన్షన్ స్కీమ్‌లో భాగంగా పొదిలి మండలం బుచ్చన్నపాలెం గ్రామానికి చెందిన పల్లెర్ల పెద్ద అంజిరెడ్డి ఒంగోలు కాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అతనికి పొదిలి 1 సచివాలయం విఆర్ఓ పి నాగేశ్వరరావు, బుచ్చనపాలెం వార్డ్ కన్వీనర్ కె కాశిరెడ్డి వెళ్లి పెన్షన్ అందచేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి వారికి ప్రత్యేక కృజ్ఞతలు తెలియచేశారు.

# నూతనం మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలి

## పిఓడబ్ల్యు, ఐద్వా ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య సంఘాల డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని, సంపూర్ణ మద్యపాన నిషేధం వైపుగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేయబోతున్న నూతన మద్యపాలసిన రద్దు చేయాలని కోరుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున పిఓడబ్ల్యు, ఐద్వా , మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో ఒంగోలులో ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ మాట్లాడుతూ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరిగిన రోజుల్లో రాష్ట్రంలో క్రైమ్ రేటు బాగా తగ్గిపోయిందని ప్రమాదాల సంఖ్య తగ్గిందని కుటుంబాల ఆదాయం పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని గుర్తు చేశారు. ప్రజల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్న నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి ఎన్.విజయ అధ్యక్ష వహించారు. ఈ సభలో ఐద్వా నుంచి కే రమాదేవి మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత మరొక మాట మాట్లాడడం పాలకులకు అలవాటైందని విమర్శించారు. నూతన మద్యం పాలసీ విధానంలో మద్యంపై వచ్చే ఆదాయం ప్రభుత్వానికి కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పటమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశం అన్నారు. రాష్ట్రం మద్యం వరదలై పారడం ద్వారా వచ్చే ప్రజల ఆదాయాన్ని లూటీ చేసి, ప్రైవేటు కాంట్రాక్టర్లు కు కట్టబెట్టడం తప్ప ఇందులో ప్రజాసంక్షేమం ఏమీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నుండి విజయ మాట్లాడుతూ రాష్ట్రంలో షాపుల సంఖ్య 2900 నుండి 3600 కి పెంచి ప్రజల సంపాదనని లూటీ చేసి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడమే చంద్రబాబు ఉద్దేశమని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నుంచి ఎస్‌కె నాగూర్, జి ఆదిలక్ష్మి, బి రాజలక్ష్మి, బి గోవిందమ్మ, కె రాజేశ్వరి, ఎస్ ఇంద్ర జ్యోతి, మహిళా సమైక్య ఎం విజయ, కే అనంతలక్ష్మి, లక్ష్మి, పిఓడబ్ల్యూ నుండి జిల్లా అధ్యక్షులు శాఖమూరి భారతి, కార్యదర్శి వాకా మంజుల, జిల్లా నాయకులు సిహెచ్ పద్మ, అమ్మాజీ, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యతను, రాజకీయాల్లో నైతికతను కాపాడుకోవడమే జాతిపితకు నిజమైన నివాళి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)




జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఒంగోలులోని బాపూజీ మార్కెట్ ఎదుట గల గాంధీ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరిరంగారావు మాట్లాడుతూ ఆనాడు జాతీయోద్యమంలో అన్ని వర్గాలను కలుపుకొని అహింస మార్గంలో స్వాతంత్రం కోసం తన జీవితం మొత్తం ధారబోసిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ముఖ్యంగా చంపారన్ రైతాంగ ఉద్యమం, గుజరాత్ లో శిస్తు వ్యతిరేక పోరాటం, కార్మిక వర్గ పోరాటాలకు నాయకత్వం వహించి స్వాతంత్ర ఉద్యమంలోకి ప్రవేశించారని అన్నారు. అన్ని మతాల సారాంశం ఒకటేనని, మతసామరస్యాన్ని కాపాడాలని లౌకికత్వాన్ని పెంపొందించుకోవాలని రాజకీయాల్లో నైతికత నిజాయితీ నెలకొల్పడమే జాతిపిత గాంధీకి నిజమైన నివాలని అన్నారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని స్వాతంత్రం కోసం పోరాడిన, అహింస అనే పోరాట మార్గాన్ని ప్రపంచానికి అందించిన గాంధీ అని అన్నారు. ఆనాడు మతసామరస్యాన్ని సహించలేని ఉన్మాదులు గాంధీని హత్య చేశారని, గాంధీని హత్య చేసిన గాడ్సే వారసులే నేడు దేశంలో పాలన సాగిస్తున్నారన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా కుల ఉన్మాదానికివ్యతిరేకంగా కార్పొరేట్ దోపిడి కి వ్యతిరేకంగా పోరాడడం ప్రజా స్వామిక హక్కులను కాపాడుకోవడమే మహాత్మా గాంధీకి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, రైతు నాయకులు వి వెంగయ్య, ప్రజాస్వామికవాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, రచయిత పిన్నికి శ్రీనివాస్, రెడ్ స్టార్ నాయకులు కొమ్ము రాజేంద్ర పాల్గొన్నారు. జోహార్ గాంధీ, మతోన్మాదం నశించాలి - కుల ఉన్మాదం నశించాలి అంటూ నినాదాలు ఇచ్చారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఐదుగురు చాకిచెర్ల విద్యార్థులు ఎంపిక



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 2)

రాష్ట్రస్థాయి పోటీలకు 5 గురు చాకిచెర్ల విద్యార్థులు ఎంపిక అయ్యారు. ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పార్నమిట్ట లో జరిగిన అండర్ 14 బాయ్స్ వాలీబాల్, సింగరాయకొండలో జరిగిన అండర్ 17 బాయ్స్ హ్యాండ్ బాల్ నందు జరిగిన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిచెర్ల విద్యార్థులు 5గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కాపడ్డారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె జనార్దన్ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 7వ తేదీ నుంచి జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో రాజమండ్రిలో పాల్గొంటారు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే జనార్దన్‌రావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఆర్ సుధాకర్ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. హ్యాండ్ బాల్ ఎస్ గోకుల్ చందు సిహెచ్ చంద్ పి ప్రేమ్ కుమార్ , వాలీబాల్ బి రాజేష్, వి మహేష్ ఎంపికయ్యారు.

# పేకాటరాయుళ్ళ అరెస్టు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 2)

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి సీఐ ఖాజావలి, కనిగిరి ఎస్ఐ టి శ్రీరాం ఆధ్వర్యంలో సిబ్బందితో మండలంలోని వాగుపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2080 నగదు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట, కోడి పందాలు, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి వారి వివరాలను కనిగిరి పోలీసు వారికి తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# అహింసా మార్గంలో పోరాడిన యోధుడు మహాత్మా గాంధీ

## నగర మేయర్ గంగాడ సుజాత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

దేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో పోరాడిన యోధుడు మహాత్మా గాంధీ అని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. ఒంగోలు నగరంలోని గాంధీ రోడ్డు నందు గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ



నాయకులు, కార్యకర్తలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు ఎప్పుడైతే స్వచ్ఛంగా ఉంటాయో ఆనాడే దేశం కూడా శాంతియుత మార్గంలో నడుస్తాయని చెప్పిన వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన ఆశయాలను, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ పాటించి రాబోయే తరాలవారికి మహాత్మా గాంధీ యొక్క త్యాగాలను గుర్తుచేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, కార్యదర్శి బొల్లినేని వాసుకృష్ణ, ఆర్యవైశ్య సంఘ నాయకులు కొల్లిపల్లి సురేష్, మాజీ సూపర్ బజార్ చైర్మన్ తాత ప్రసాద్, పబ్బిశెట్టి భాస్కర్, బండారు మదన్, ఉమా, పెద్దిశెట్టి వరలక్ష్మి, రాజేష్, చిరంజీవి, శ్రీరామ్ మూర్తి, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిద్దలూరు ప్రొహిబిషన్ సర్కిల్‌లో 13మద్యం దుకాణాలు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 2)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం విధానంలో భాగంగా ఏర్పాటు చేయబోతున్న ప్రైవేటు మద్యం షాపులకు తేదీ 01 అక్టోబర్ 2024 నుండి తేదీ 9 అక్టోబర్ 24 వరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయరాం తెలిపారు. గిద్దలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 13 షాపులకు అనుమతుల కొరకు దరఖాస్తులను ఆహ్వానించామ న్నారు. ఆసక్తి గలవారు ఈ ప్రైవేటు మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కొక్క దరఖాస్తుకి రెండు లక్షల రూపాయలు చొప్పున తిరిగి చెల్లించబడని దరఖాస్తు రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రతి దరఖాస్తుకి రెండు లక్షల రూపాయలను డిడి లేదా చలానా రూపంలో దీన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఒకరు ఎన్ని దరఖాస్తులైనా ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు తేదీ 9 వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. తేదీ 11 అక్టోబర్ 2024న దరఖాస్తుదారులలో ఒకరిని జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమక్షంలో జరిగే ఎంపిక ప్రక్రియలో డ్రా తీసి ఎంపిక చేయడం జరుగుతుంది. ఎంపికైన వారు తేదీ 12 అక్టోబరు 2024న నుండి షాపులను ప్రారంభించవలసి ఉంటుంది. ఈ షాపులో ప్రారంభానికి ముందు ఎంపికైనటువంటి దరఖాస్తుదారు వారి యొక్క షాపు లైసెన్స్ ఫీజులో ఆరవ వంతును చెల్లించి షాపును నిర్వహించుకోవచ్చు నని ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## నేడు సీజ్ చేసిన బియ్యం వేలం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 2)

గిద్దలూరు పట్టణం అక్టోబర్ 3న సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని గిద్దలూరు తహాశీల్దార్ కార్యాలయంలో రేపు (బుధవారం) ఉదయం 10 గంటలకు వేలం వేస్తున్నట్లు తహాశీల్దార్ ఆంజనేయ రెడ్డి తెలిపారు. అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డ 176.2 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు సీజ్ చేశారని, ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆ బియ్యాన్ని వేలం వేస్తున్నామని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు కమర్షియల్ టాక్స్ అధికారుల అనుమతి పొందాలన్నారు.

## తహశిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 2)

గాంధీ జయంతి సందర్భంగా గిద్దలూరు తహసీల్దారు ఆఫీసు నందు మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఆఫీసు పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు.

## మహాత్మా గాంధీకి నివాళు లర్పించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 2)

మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపూజీ సేవలను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ భారతీయులకు మహాత్ముడు, జాతిపిత, స్ఫూర్తి ప్రదాత, అని తెలిపారు. కులమతాలు, ఆచారవ్యవహారాలు, భాషా బేధాలు, అన్నింటినీ మరిచి స్వేచ్ఛ స్వతంత్రం కోసం కోట్లాది ప్రజలను ఏకం చేసిన వ్యక్తి ముందుండి నడిపించిన శక్తి అని, స్వాతంత్రం కోసం పాటించిన విలువలు, చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని, అలాంటి మహనీయుడి 155 వ జయంతి సందర్భంగా మరలా మనం గుర్తు చేసుకోవడం సంతోషదాయకం అని అన్నారు.

# మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళులు

## మహాత్ముని ఆశయాలు పాటించాలి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

మహాత్ముని ఆశయాలు ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో మహనీయుడు, అహింసావాది, జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతిల సందర్భంగా బుధవారం ఒంగోలులోని గాంధీ రోడ్డు, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు ఆ మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధాలుగా గాంధీజీ భారత స్వరాజ్య సంగ్రామ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికారని, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ లాంటి ఉద్యమాలలో యావత్ దేశ ప్రజలలో స్వరాజ్య స్ఫూర్తిని రగిలించారని, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా శాంతియుత మార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేలా కృషి చేశారని, ప్రపంచం చరిత్రలో మహోన్నత వ్యక్తిగా, భారత జాతిపితగా చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. బాపూజీ జీవితం, ఆయన ఆదర్శాలు సత్యం, అహింస, ధర్మ మార్గాలు ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని, మహాత్ముని బోధనలు, ఆదర్శాలు, జీవిత విలువలను అనుసరిస్తూ శాంతి, సమానత్వం, మతసామరస్యాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని, ఆయన కలలు కన్న దేశాన్ని రూపొందించడానికి మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశానికి రెండో ప్రధానమంత్రి, భారతరత్న పొందిన లాల్ బహదూర్ శాస్త్రి గారు, భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్రధారని, దేశ ఐక్యతను చాటిన మహనీయుడు, జై జవాన్, జై కిసాన్ అనే నినాదాలతో ప్రజలలో చైతన్యం నింపిన వ్యక్తిని, నిరంతరం ప్రజల కోసం కష్టపడి, పేదవాళ్ల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు యస్వి శ్రీధర్‌రావు, కె నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ఒంగోలు వన్‌టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు భజన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)




జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా బుధవారం నగరంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత కందిరవిశంకర్ ఆధ్వర్యంలో వీర మహిళలు, తెలుగు మహిళలు సంయుక్తంగా సమతా నగర్ వెంకటేశ్వరస్వామి గుడి వద్ద నుండి అద్దంకి బస్టాండ్ ఎన్టీఆర్ బొమ్మ వరకు ఓం నమో నారాయణాయ సంకీర్తన భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కోట్లాది మంది ఆరాధించే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డును కల్తీ నెయ్యితో అపవిత్రం చేసినందుకు గాను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఒంగోలు నియోజకవర్గంలో ఈ భజన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కంది రవిశంకర్ మాట్లాడుతూ ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను కాపాడుతామని, భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని,లడ్డును కల్తీ చేసిన నెయ్యితో చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వ్యక్తుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని,అప్పుడే భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, కొత్తపట్నం మండల అధ్యక్షులు నున్న జానకి రామ్, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యులు మేడిశెట్టి సుబ్బారావు, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, ఆర్ కె నాయుడు ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు మనోజ్ రాయల్, మాల్యాద్రి నాయుడు, తోట శబరి, గోవింద్, కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి తన్నీరు ఉష, సుంకర కళ్యాణి, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, 20వ డివిజన్ అధ్యక్షురాలు శీలం నాగేంద్ర కుమారి, సీనియర్ నాయకురాలు నక్క ప్రమీల, వై అనూష, 47వ డివిజన్ అధ్యక్షులు నాగరాజు, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 10వ డివిజన్ అధ్యక్షులు శ్రీహరి, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 8వ డివిజన్ అధ్యక్షురాలు అనిత, 4వ డివిజన్ అధ్యక్షులు శ్రీ హరి, 2వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మనాయుడు, 15వ డివిజన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి, ఉదయ్, 16వ అధ్యక్షులు ఉపాధ్యక్షులు శ్రీ హరి, శ్రీకాంత్, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు చెన్ను నరేష్, 26వ డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, 31వ డివిజన్ అధ్యక్షులు వాసని అంకబాబు, ఉపాధ్యక్షులు బండారు గిరి, 44వ డివిజన్ అధ్యక్షులు కుంచాల సుబ్బారావు, 48వ డివిజన్ అధ్యక్షులు పీవీ శ్రీనివాసరావు, 49వ డివిజన్ అధ్యక్షులు సుధీర్, జనసేన నాయకులు వాసు, సాయి, నారాయణ, కుమార్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, అవినాష్, తెలుగు మహిళలు పసుపులేటి సునీత, నిడమానూరి పావని, రాణి, ఆర్ల వెంకటరత్నం, అనంతమ్మ, గంగవరపు పద్మావతి, కొక్కిలిగడ్డ లక్ష్మి, ఎం

# పంచాయతి కార్యాలయంలో గాంధీ జయంతి వేడుక




(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 2)

వరదయ్యపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, వార్డు సభ్యులు దొడ్డి సిద్దులయ్య, ముని భూషణమ్మ, ఈఓ బసిరెడ్డి గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో గాంధీ సేవలను స్మరించుకున్నారు. సమయపాలన, అంకితభావం, క్రమశిక్షణ సచివాలయ సిబ్బంది అలవరచుకోవాలని ఈఓ బసిరెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం ఓ వరం అని, తద్వారా ప్రజలకు మేలు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రధాని పాదపూజ చేసిన విషయాన్ని ఈఓ బసిరెడ్డి గుర్తుకు తెచ్చారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛత్ రూరల్ అండ్ అర్బన్ డెవలెప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మావుడూరు మోహన్ రావు, భారత ప్రభుత్వం యువజన సర్వీసులు శాఖ, నెహ్రూ యువకేంద్రం చిత్తూరు వారి సౌజన్యంతో పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంకు హాజరైన వారిచే స్వచ్ఛ భారత ప్రతిజ్ఞను గుత్తి త్యాగరాజు చేయించారు. సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా ఆయన సేవలను తెలియజేస్తూ, పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యత వహించాలి అన్నారు. దొడ్డి సిద్దులయ్య మాట్లాడుతూ గాంధీ పుట్టిన దేశం, రఘు రాముడు ఏలిన రాజ్యం, ఇది మమతకు సమతకు సందేశం అంటూ గానాన్ని ఆలపించి, చైతన్యం నింపారు. గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ పరిశుభ్రతలో భాగంగా వీలైనంత వరకు పాలతిన్ కవర్ల వాడకం తగ్గించుకోవడం అలవాటు చేసుకోవాలని,చెత్త కుండీలను వినియోగించుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్ధంగా ఉచిత వైద్య శిబిరం






(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 2)

గాంధీ జయంతి పురస్కరించుకొని మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్ధంగా ఎంజీఎం వైద్యశాలచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి విశిష్ట అతిథిగా విచ్చేసి శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మెగా వైద్య శిబిరాన్ని ఎంజీఎం వైద్యశాల యజమాని గుడ్లూరు మయూర్ తో కలిసి రోగుల యొక్క వివరాలను తెలుసుకొని వైద్యులతో చర్చించి మెరుగైన వైద్యం ఇవ్వాలని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారికి ఉచితముగా మందులు సరఫరా కల్పించడం జరిగింది. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా తన తండ్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఆశయ సాధన కోసం మెగా ఉచిత వైద్యశాల కాసరం రమేష్, గాంధీ వీధి యువత ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. రోగులకు మెరుగైన వైద్యం కోసం ఆరోజు దూరదృష్టితో వంద పడకల వైద్యశాల ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి పట్టణంలో నెలకొల్పడం, ఈరోజు అదే ప్రాంతం శ్రీకాళహస్తి పట్టణంలోనే ఒక తలమానికం అవ్వడం నిజం కాదా అన్నారు. గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్న సందర్భంలో ఆ రోజు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎంజీఎం వైద్యులచే ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరం శ్రీకాళహస్తి పట్టణ వాసులకు గొప్ప అవకాశం అని, ఇది పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. సేవా కార్యక్రమాల్లో ఎంజీఎం వైద్యశాల ముందుకు రావడం మంచి శుభ పరిణామమని ఎంజీఎం అధినేత గుడ్లూరు మయూరిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు,కంటా రమేష్, వాకచర్ల గుర్రప్ప శెట్టి, బాలు ఢిల్లీ బాబు, వజ్రం కిషోర్, ఉమేష్ మోరే, సుప్రజ, ఎంజీఎం మధు, మహేష్,వివేక్, ఎంపీ శ్రీనివాసులు, రాకేష్, నవీన్, మైనంపాటి సుధ, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీలందరూ వృత్తి నైపుణ్యంలో ప్రావీణ్యం పొందాలి

## నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి









**(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, అక్టోబర్ 2)**

ఖైదీలందరూ జైలులో సమయాన్ని వృధా చేసుకోకుండా వృత్తి నైపుణ్యాల్లో ప్రావీణ్యం పొందేందుకు సద్వినియోగం చేసుకోవాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం నెల్లూరు నగరం బుజబుజ నెల్లూరు సమీపంలోని కేంద్రకారాగారంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవం లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత సెంట్రల్ జైలులోని ఖైదీల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో ఖైదీలు తయారుచేసిన ఫర్నిచర్ ను పరిశీలించి వారి పనితీరును ఎంపీ, కలెక్టర్, ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలిసో తెలియక తప్పు చేసిన ఖైదీలందరూ జైలు సమయాన్ని వృధా చేసుకోకుండా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటే, శిక్షాకాలం పూర్తయిన అనంతరం సమాజంలో స్వయంగా ఉపాధి పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. గతంలో ఒక ఖైదీ తనకు చెక్కతో తయారుచేసిన అందమైన తాజ్ మహల్ బహుకరించారని, అది ఇప్పటికీ తన ఇంట్లో భద్రంగా ఉందని ఎంపీ గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ఖైదీలందరూ ఏదో ఒక వృత్తిలో రాణించాలని ఎంపీ ఆకాంక్షించారు. జైల్లో ఖైదీల వినోదానికి రూ.5 లక్షలతో కలర్ టీవీ లను అందించినట్లు పేర్కొన్న వేమిరెడ్డి, పాతికేళ్లుగా జైలులో ఖైదీల సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. జైలులో భోజనశాలలో మిక్సీలు, వంట పాత్రలు, ఒక వాహనం, అంబులెన్స్ ను గతంలో తాము అందించామని, ఖైదీల సంక్షేమానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన చెప్పారు. అలాగే జైలులో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛతే హి సేవా కార్యక్రమంలో భాగంగా మరిన్ని మొక్కలను జైల్లో నాటి బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే కూడా మన రాష్ట్రంలో జైళ్లు చాలా బాగున్నాయని, ఖైదీలకు మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. జైలులో ఉన్న ఖైదీలందరూ తమకు ఆసక్తి ఉన్న ఏదో ఒక వృత్తి నేర్చుకుంటే జైలు నుంచి విడుదలైన తర్వాత స్వయంగా ఉపాధి పొందవచ్చన్నారు. జైలులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ శిక్షాకాలం పూర్తయిన తర్వాత ఖైదీలందరూ సమాజంలో తమ కుటుంబాలతో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. క్షణికావేశంలో చేసిన చిన్న చిన్న తప్పులు వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని, పిల్లల భవిష్యత్తు గాడి తప్పుతుందని, వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు కూడా ఈ శిక్షాకాలంలో మంచి ఆలోచనతో మెరుగైన జీవితం గడిపేందుకు సత్ప్రవర్తన నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జైలులోని ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు పూర్తిచేసిన ఖైదీలకు సర్టిఫికెట్లను అందజేశారు. పలు క్రీడలు, వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్, పాటలు మొదలైన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తొలుత జైలు ప్రాంగణంలో ఎంపీ, కలెక్టర్, ఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రాజారావు, ఎఎస్పీ మహేష్ బాబు, డీఎస్పీ సాయి ప్రవీణ్, పలువురు జైలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధర్మ చక్రవర్తికి మారు పేరు కంత్రి, కల్తీ కాకాణి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 2)**

సనాతన ధర్మం అంటే ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగి చూడడం కాదని, తరతరాలుగా వస్తున్న హిందూ ఆచారాలను కాపాడటం అని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జనసేన నెల్లూరు నాయకులు, గీతా వైభవ్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం గాంధీ బొమ్మ వద్ద నుంచి వీఆర్సీ సెంటర్ వరకు నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపీ ప్రభుత్వం లో హిందూ దేవాలయాల దాడులు పెరిగాయి హిందూ ధర్మ పరిరక్షణార్థం సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పరచాలని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 11 రోజులుగా చేస్తున్న దీక్ష బుధవారం పూర్తయ్యింది. దానికి మద్దతుగా గీతా వైభవ్ ట్రస్ట్ చైర్మన్ నజీర్ వారి భక్త బృందం, జనసేన నాయకులు సంయుక్తంగా నగర సంకీర్తన చేపట్టారు. హిందూ సనాతన ధర్మం గురించి ఒక అధర్మ చక్రవర్తి మాట్లాడడం విడ్డూరంగా అనిపించిందన్నారు. వారికి పలు పేర్లు ఉన్నాయి. కల్తీ కాకాణి, కంత్రీ కాకాణి, కాలుష్య కాకాణి, ఇంకొకటి ఉంది దాని గురించి తర్వాత మాట్లాడుకుందాం అన్నారు. కల్తీ మద్యం తాగించి పేదల ప్రాణాలతో ఆడుకున్న కాకాణికి కల్తీ మద్యం కాకాణీ అని పేరుందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయదేవతను సైతం లెక్కచేయకుండా కోర్టు ఆవరణలో తన ఫైలు మాత్రమే దొంగలించిన కంత్రీ కాకాణి అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాలుష్య నివారణకు చర్యలు తీసుకోకుండా పరిశ్రమలు పెట్టించి పేదలకు పునరావాసాలు ఏర్పరచకుండా, తన నివాసాన్ని మాత్రం నెల్లూరులో జాగ్రత్తగా ఏర్పరచుకుని కాలుష్య కాకాణి అయ్యారన్నారు. 3వ తేదీన తిరుపతిలో జరగనున్న వారాహి సభకి రాష్ట్రవ్యాప్తంగా జనసేన శ్రేణులు తరలివచ్చి హిందూ సోదరులకు పవన్ కళ్యాణ్ ఇచ్చే మెసేజ్‌ని తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.









# ఇష్టపూర్వకంగా పెళ్ళి చేసుకున్నాం

## మాకు రక్షణ కల్పించండి






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 2)**

నెల్లూరు రూరల్ ఇందిరమ్మ కాలనీవాసులు సిరిమల్లి ఏడుకొండలు, తన్నీరు మౌనిక కల్యాణి లు రక్షణ కల్పించాలని నెల్లూరు జర్నలిస్టుక్లబ్ నందు మాట్లాడారు. వారిరువురూ నెల్లూరు ఇందిరమ్మ కాలనీ వాసులని, 8 సంవత్సరాల నుండి ఒకరినొకరు ఇష్టపడుతున్నామని తెలియచేశారు. ఇరువురి కులాలు వేరు అయినందున , వారి ప్రేమ ఇష్టం లేని తల్లిదండ్రులు , వారిని ఇబ్బంది పెడుతున్నారు. వయసు రీత్యా మేజర్లు అయిన వీరిద్దరూ 2024సెప్టెంబర్ 28 న , తెలంగాణ జనగామ జిల్లా లోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వివాహం చేసుకున్నామన్నారు. అమ్మాయి తల్లిదండ్రులు , నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో అబ్బాయి మీద కంప్లయింట్ ఇవ్వగా, వారి ఇష్టప్రకారమే వివాహం చేసుకున్నామని, తల్లిదండ్రుల నుండి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ, నెల్లూరు రూరల్ సీఐ ను వారు కోరారు. అనంతరం వారిరువురూ నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్కు వెళ్లి, రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.

# హైవే పై ప్రమాదాల నివారణకు ఐరన్ డ్రమ్స్‌కి రేడియం స్టిక్కర్లు ఏర్పాటు

## సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అంకమ్మ




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 2)**

నెల్లూరు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కందుకూరు సీఐ వెంకటేశ్వర్లు, ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ హైవేపై ప్రఎక్కువ జరుగుతున్న నాలుగు ప్రదేశాలను గుర్తించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వాహనాల యొక్క వేగం తగ్గించుకోవడం కోసం ఐరన్ డ్రమ్స్ కి రేడియం స్టిక్కర్లు రేడియం పెయింట్ ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని ఏర్పాటు చేయడానికి సహకరించిన ఉలవపాడు హేచరీస్ వారికి పోలీస్ శాఖ తరపున సిఐ,ఎస్ఐ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ కె.అంకమ్మ తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# జాతిపిత బాపూజీ విగ్రహానికి జనసేన నేతల నివాళులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 2)**

స్వేచ్ఛ వాయువులు ఒకరి సొత్తు కాదని అందరికీ వాటిపై హక్కు ఉందని, స్వాతంత్రం అనంతరం కూడా ముస్లిం మతస్థుల కోసం నిరాహారదీక్ష చేసి మతసామరస్యం చాటిన మహనీయుడు గాంధీ జీ అని జనసేన నాయకులు



గునుకుల కిషోర్ అన్నారు. మహిళా సాధికారతకు కృషి చేసిన సామాజిక వేత్త, గ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే దేశం అభివృద్ధి పడుతుందని తెలిపిన బాపూజీ మార్గంలో నడుస్తున్న మా అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

# బాపూజీకి కాకాణి నివాళి






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 2)**

మహాత్ముని జన్మదినాన్ని పురస్కరించుకొని బాపూజితో పాటు, లాల్ బహదూర్ శాస్త్రి పుట్టినరోజు సందర్భంగా నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారి చిత్రపటాలకు మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పూలమాల వేసి, నివాళూలర్పించారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న మేనకూరు బ్రిడ్జి



**(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, అక్టోబర్ 2)**

తిరుపతి జిల్లా నాయుడుపేట నుండి వెంకటగిరికి వెళ్లే మార్గమధ్యలో మేనకూరు వద్ద ఉన్న బ్రిడ్జి ప్రమాద ఘంటికలు మోగిస్తుంది.

ఈ మార్గం గుండా మేనకూరు సెజ్‌లో ఉన్న అనేక కంపెనీలకు రాకపోకలు జరగాలన్నారు. ఈ బ్రిడ్జి అవతల ఉన్న అనేక గ్రామాలకు వెళ్లాలంటే ఈ బ్రిడ్జి ఒకటే మార్గం. ఈ బ్రిడ్జిని ఆర్అండ్‌బి అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రయాణ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఘనంగా స్వచ్ఛ భారత్ దినోత్సవం ఘనంగా మహాత్మా గాంధీ జయంతి







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 2)

గాంధీ జయంతి, స్వచ్ఛ భారత్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయం నందు మహాత్మాగాంధీ విగ్రహానికి అధికారులు, నేతలు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో మెప్మా, విద్యార్థులు, పొలిటికల్ లీడర్లు,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో గుండా స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ఆరోగ్యమే మహాభాగ్యం, స్వచ్ఛత కొరకు ఒక్క అడుగు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి పామూరు బస్టాండ్ లో మానవహారం ఏర్పడి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.మహాత్మా గాంధీ నాయకత్వాన్ని గౌరవిస్తూ స్వచ్ఛతను మన జీవన విధానంగా మార్చుకునేలా సమిష్టిగా ముందడుగు వేయాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,కమిషనర్ డానియేలు జోషఫ్ అన్నారు.మహాత్ముడి జయంతిని ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ తేదీన స్వచ్ఛభారత్ దివాస్ గా పాటిస్తున్నారని అన్నారు.స్వచ్ఛభారత్ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత ఇతివృత్తాంతంగా ప్రతి రోజు స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు.కనిగిరి మున్సిపాలిటీ అంతట పరిశుభ్రతను కాపాడే క్రమంలో పౌర భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతం చేశామని అన్నారు.కార్యక్రమంలో కనిగిరి పురపాలక సంఘ మేనేజర్ ప్రసాద్, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ ప్రియర్షా నందా, సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, ఎఈ కోటేశ్వరరావు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, జీఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మెప్మా అధికారి రమణమ్మ, ఆర్‌పిలు తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, వివిధ పార్టీల నాయకులు, వైష్ణవి ఉమెన్స్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, కరాటే రాజేష్, శానిటరీ సెక్రెటరీలు, సచివాలయం సిబ్బంది, మెప్మా పొదుపు మహిళా సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థునులు, పురపాలక సంఘం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన ర్యాలీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని, మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే హై స్కూల్ హెడ్మాస్టర్‌లను అర్బన్ ఎంఈఓగా నియమించాలని, ప్రమోషన్లు కల్పించాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ ఖాతాలో వెంటనే తెరవాలని , మున్సిపల్ హైస్కూల్లో ఉన్న నాన్ టీచింగ్ స్టాఫ్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌కు తరలించకూడదని తదితర ప్రధాన డిమాండ్లతో ఒంగోలు నగర మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓ వీరారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, మునిసిపల్ ఉద్యోగుల ప్రతినిధులు పివి నారాయణ, ఒంగోలు టౌన్ అధ్యక్షుడు చింతలపాటి లక్ష్మీనారాయణ, శేషగిరి రావు, జిల్లా కార్యదర్శులు టి.రమణారెడ్డి, డి వెంకట్ రెడ్డి, టీ రాజశేఖర్, బాబు నాయక్, ఐ వి రామిరెడ్డి, సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ బి శ్రీరాములు, ఎం సత్యనారాయణ రెడ్డి, రాజ సులోచన, ఎస్ వి కొండారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం రాము, కమిటీ సభ్యులు బుజ్జిబాబు, తాత వెంకటేశ్వర్లు, ఏ నాగయ్య, ఆర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేజర్లలో గాంధీజీ జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 2)

మండల కేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సొసైటీ అధ్యక్షుడు బూదల్ల వీర రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవతీ సుబ్బారావు పువ్వాడ శ్రీనివాసులు సుధాకర్, బాబు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 2)

గిద్దలూరు పోలీస్ స్టేషన్లో మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు అర్బన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కె సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శాప్ చైర్మన్‌కు హార్ధిక శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, అక్టోబర్ 2)

వరదయ్య పాలెం మండల తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ యువత పృథ్వీ చౌదరి బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాప్ చైర్మన్ గా నియమించిన అనిమేని రవి నాయుడును వారి స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా శాఖ విస్తృత కార్యదర్శివర్గ సమావేశం బుధవారం స్థానిక యుటిఎఫ్ భవన్ నందు జిల్లా అధ్యక్షుడు ఓవి వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు మాట్లాడుతూ పని సర్దుబాటు ప్రక్రియలోని గ్రీవెన్స్‌ను వెంటనే పరిష్కరించాలని, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు తొలగించాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనం చేశారే తప్ప ఒక్క సమస్య పరిష్కరించినందున దశల వారిగా పోరాటానికి పిలుపునివ్వగా ఈ పోరాటాన్ని మున్సిపల్ ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని తక్షణమే ప్రభుత్వం స్పందించి మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం అక్రమ బదిలీలకు తెర లేపుతుందని దీనిని ప్రభుత్వం ఆపాలని గత ప్రభుత్వం చేసిన తప్పులను ఈ ప్రభుత్వం చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరారు. సహ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ కు పునరుద్ధరించాలని కోరారు. సహాధ్యక్షురాలు జీ ఉమామహేశ్వరి మాట్లాడుతూ జిల్లాలో ప్రమోషన్ ప్రక్రియలు కొనసాగించాలని కోరారు. కోశాధికారి ఎన్ చిన్నస్వామి సంఘ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో జిల్లా ఆఫీస్ బెరర్స్, రాష్ట్ర కౌన్సిలర్లు, ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రుల ఏర్పాట్లు పూర్తి

**స్థానిక శాసనసభ్యుడిగా నేను కూడా సాధారణ భక్తుల క్యూ లైన్‌లోనే అమ్మవారిని దర్శించుకుంటాను**

**అధికారం, హోదా గుడి బయటపెట్టి లోపలికి రండి**

**అమ్మవారి ముందు అందరం సమానమే**

**మధ్యాహ్నం 12 నుంచి 1 గంటవరకు, రాత్రి 9 నుంచి 10 వరకు వి.ఐ.పి.లకు ప్రత్యేక సమయాన్ని కేటాయించాం**

**11వ తేదీ సాయంత్రం 6 గంటలకు 60 అడుగుల రావాణాసుర వధ కార్యక్రమం**





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 2)

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు అధికారులతో కలసి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క భక్తుడికి దర్శనం ప్రశాంతంగా జరిగేలా క్యూలైన్లు ఏర్పాటు చేసామన్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1 గంట వరకు, రాత్రి 9 నుంచి 10 వరకు వీఐపిలు దర్శన సమయాన్ని ఏర్పాటు చేసామని తెలిపారు. దాతల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. అధికారాన్ని, రాజకీయాన్ని గుడి బయట పెట్టి లోపలికి రండి. ఎమ్మెల్యేగా నేను కూడా సాధారణ భక్తుడిగా క్యూలో దర్శించుకుంటాను. భక్తులకు ఇబ్బంది కలిగించేలా గర్భగుడిలో ఎవ్వరైనా ఎక్కువ సేపు ఉండడానికి లేదన్నారు. భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి గుడిలో 15 లక్షల రూపాయల వ్యయంతో అల్తూరు మహేష్‌రెడ్డి సెంట్రల్ ఏసీ పెట్టించారన్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు 60 అడుగుల రావాణాసుర వధ కార్యక్రమం జరుగుతుందన్నారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరుతున్నారు.

## రెండు నెలల వేతనాలు చెల్లించాలి

### కేజీబీవీ ఎస్‌టియు ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు కంభం రత్నమాలిని దేవి డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆగష్టు, సెప్టెంబరు నెలల వేతనాలు చెల్లించాలని సమగ్ర శిక్ష కెజిబివిఎస్‌టియుఎపి రాష్ట్ర అధ్యక్షులు రత్నమాలిని దేవి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండు నెలలుగా వేతనాలు మంజూరు కాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీకి వేతనాలు జమ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసరాలు ధరలు చిరు ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, మా యొక్క ఇబ్బందులను అర్థం చేసుకొని సమగ్ర శిక్ష వారు వేతనాలు మంజూరు చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కెజిబివిలో 604 పోస్టులకు సంభందించి నోటిఫికేషన్ ఇచ్చినందుకు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌కి కృతజ్ఞత తెలియచేస్తూ ఆ పోస్టులను ఫిల్ చేసే ముందు క్లియర్ వేకెంట్ మ్యూచువల్, రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ జరపాలని కోరారు. ప్రతి జిల్లాలో వున్న ఖాళీలను పూర్తిగా చూపించలేదన్నారు. అన్ని ఖాళీలను పూర్తిగా చూపించి నోటిఫికేషన్ మళ్ళీ ఇవ్వాలని కోరారు. కెజిబివిలలో పేరుకు పోయిన సమస్యలను గత కొన్ని నెలలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఇప్పటికీ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరిట వున్న ఈ అసమానతలను తొలగించాలని , సిఆర్‌టిగా వున్న వారిచేత పిజిటి వర్క్ చేయిస్తూ అదే 3 సబ్జెక్టులకు ఒక టీచర్‌ని బాధ్యులను చేయటం, మెమోలు ఇవ్వటం సరైంది కాదన్నారు.

## డిఎస్పీ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 2)

కంభం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు ఆధ్వర్యంలో అన్ని మతాల దేవాలయాల కమిటీలు, మసీదుల కమిటీ సభ్యులతో పీస్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ దసరా పండుగను అందరూ శాంతియుతంగా కలిసికట్టుగా జరుపుకోవాలన్నారు. అలాగే ఎవరైనా రెచ్చగొట్టే విధంగా కానీ, ఎవరినైనా కించపరిచే విధంగానైనా గాని ప్రవర్తిస్తే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జున, ఎస్ఐ నరసింహారావు, కంభం పట్టణ మత పెద్దలు హాజరయ్యారు.

# అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని ఇవ్వండి

ఎస్ఐ మాధవరావు




**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 2)**

మండలంలో వేములపాడు తిమ్మారెడ్డిపల్లి గ్రామాలలో ఎస్ఐ మాధవరావు గ్రామస్తులతో సమావేశమై ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు పేకాట, కోడి పందాలు, అసాంఘిక కార్యకలాపాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు. అదే విధంగా గ్రామాలలో రాత్రిపూట కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామానికి వచ్చి సంచరిస్తున్నట్లు అనుమానం వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు అదేవిధంగా వాహనాల తనిఖీ చేపట్టి వాహనాలలో నిషేధిత వస్తువులు ఏమైనా ఉన్నాయో అని పరిశీలించారు వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల అనుమతి పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. అక్రమంగా గంజాయి. మద్యం వంటి వాటిని తరలిస్తే కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.

# గాంధీ జయంతి వేడుకల్లో పారిశుధ్య కార్మికులకు సన్మానం





**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, అక్టోబర్ 2)**

మండలంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి,మండల జనసేన పార్టీ కన్వీనర్ కేతి వెంకట మోహన మురళి, శాలువలతో ఘనంగా సత్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్‌రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మోహన్‌రావు, ఏపీఎం దర్శనం పోలయ్య, పొందుగుల రామిరెడ్డి, తంగిరాల అశోక్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరేడులో రోజు రోజుకు పెరిగిపోతున్న దొంగతనాలు

మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 2)**

మండల పరిధిలోని కరేడు గ్రామంలో రోజు రోజుకు దొంగతనాలు పెరిగిపోతున్నాయని మాజీ ఎంపీటీసీ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఒక ట్రాక్టర్ ట్రక్కు మరో ఆటో ఇటీవల ఆకుతోట సంఘంలో 20 గొర్రెలను దొంగలు తీసుకుపోయారని, మంగళవారం రాత్రి ముద్దు పోయిన రామయ్య యాదవ్ అను అతని ఇంటి పక్కనే గొర్రెల దొడ్డి ఉంటే అందులో సుమారు 22 గొర్రెలను దొంగలు తీసుకుపోయారని వాటి విలువ సుమారు మూడు లక్షల ఉంటుందని శ్రీనివాసులు తెలిపారు. గతంలో పోలీసు వారికి దొంగతనాలపై ఫిర్యాదు చేసిన నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా పోలీసు వారు కఠినంగా దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. నిన్న రామయ్య గొర్రెలను దొంగతనం చేసినటువంటి సంఘటనపై వెంటనే కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయవలసిందిగా శ్రీనివాసులు పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు. గతంలో పంచాయతీ కార్యదర్శిని గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని కోరగా చేస్తానని చెప్పి కాలయాపన చేశారే తప్ప సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం వలన దొంగతనాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయన్నారు. ఇకనైనా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక దృష్టి సారించి మేజర్ పంచాయతీ అయినా కరేడు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని శ్రీనివాసులు కోరారు. పోలీస్‌శాఖ వారు కూడా కరేడు గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాత్రులందు దొంగతనాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు, ఎన్‌జిఓ ప్రతినిధికి ఘన సత్కారం

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 2)**

గాంధీ జయంతి, స్వచ్ఛభారత్ దినోత్సవం ను పురస్కరించుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం కనిగిరి పట్టణంలోని ఎన్ జి ఓ ఉద్యోగుల భవనం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధిని స్థానిక చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేల్ జోసఫ్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం వారు ఘనంగా సత్కరించారు. గాంధీ జయంతి, స్వచ్ఛభారత్ దివాస్ పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులను సత్కరించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వారి సేవలను కొనియాడారు.పారిశుధ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని అన్నారు.కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణంలో చెత్తాచెదారాలను సేకరిస్తూ పరిశుభ్ర వాతావరణన్ని నెలకొల్పుతున్నారన్నారు. అట్టివారిని గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. వారిని గుర్తించి అభినందనలతో శాలువా, పూలమాలలతో సత్కరించి గౌరవించారు. అలాగే స్వచ్ఛభారత్, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో పాల్గొని సేవలు అందించిన గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబును పూలమాలతో చాలువతో ఘనంగా సత్కరించి గౌరవించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజర్ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, ఎఈ కోటేశ్వరరావు, జీఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మెప్మా అధికారిణి రమణమ్మ, శానిటరీ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, పురపాలక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# వివేకానంద సేవాశ్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 2)**



పట్టణంలోని వివేకానంద సేవాశ్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు ఎప్పుడు కక్షలు, పగప్రతికారాలతో ఉండే మన పల్నాడు ప్రాంతంలో మన జాతిపిత మహాత్మా గాంధీ ఆచరించి చూపించిన శాంతి అహింస మార్గంలో మన పల్నాడు ప్రజలు ప్రయాణించాలని కోరారు. బ్రిటిష్ వారి కబంధహస్తాల నుంచి బానిస సంకెళ్లు తెంచి మన దేశానికి విముక్తి కలిగించిన మహెూన్నతమైన వ్యక్తి మహాత్మా గాంధీ బోధనలు నేటికీ అనుచర నియమం, సత్యం,అహింసను ఆయుధాలుగా చేసుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంపిన ప్రేమ,శాంతి,సామరస్యం విలువను చాటిన మహాత్ముడు భారత జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు మరియు మెట్టు గోవిందరెడ్డి, పాపిరెడ్డి, బొట్టు కోటేశ్వరావు, దుర్భాగులు ప్రసాద్‌రావు, శ్రీనివాస్ శర్మ, సంగీత విద్వాంసులు షేక్ లాలు సాహెబ్, డిగ్రీ కాలేజీ ఎన్‌సిసి స్టూడెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఫ్రీ బుకింగ్ కౌంటర్‌ను ప్రారంభించిన బట్టు సుధాకర్‌రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, అక్టోబర్ 2)**

ఉమా మహేశ్వర మోటార్స్ హీరో షోరూం అధినేత బెల్లంకొండ గోపి ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా బుధవారం దసరా ఫ్రీ - బుకింగ్ కౌంటర్ ను స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నియమించారు. దసరా ఫ్రీ-బుకింగ్ కౌంటర్ ను ప్రారంభికులు టిడిపి నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, వల్లభనేని కాశయ్య (లాయర్), చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి దసరా ఫ్రీ-




బుకింగ్ కౌంటర్ ను ప్రారంభించారు. దసరా పండుగ సందర్భంగా హీరో మోటార్స్ అధినేతలు వెహికల్స్ లను కొంత ఆఫర్లు పెట్టి ప్రేక్షకులను ఆనందపరుస్తారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దర్శనం పోలయ్య, పోలరాజు, కృష్ణ, బట్టు నందిరెడ్డి, చిట్యాల గురువారెడ్డి, తంగిరాల మధుసూదన్‌రెడ్డి, షేక్ ఫయాజ్, హీరో షోరూం సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి హైస్కూల్ నందు ఘనంగా గాంధీజీ జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 2)**

మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి హై స్కూల్ నందు కరెస్పాండెంట్ కె శేషమ్మ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ మాట్లాడుతూ గాంధీజీ అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఈయన గుజరాత్ రాష్ట్రంలోని పోరు బందర్లో 1869 అక్టోబర్ 2వ తేదీన జన్మించాడు. సూర్యుడు అస్తమించని రాజ్యానికి పడమటి దారిని చూపిన క్రాంతి, తూర్పు తెల్లారని నడిరాత్రికి స్వేచ్ఛ భానుడి ప్రదాత క్రాంతి గాంధీ, మహాత్మునికి తెలిసింది ఒకటే ఎక్కడ వివక్షత ఉన్నా దానికి వ్యతిరేకంగా పోరాటం సత్యం అహింసల కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకపోవడం ఒక్కో చినుకు గాలి వానగా మారినట్టు ఆయన ఒక్కో అడుగు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కోటలను బీటలు వారేలా చేసిందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ కేశవరపు శేషమ్మ ప్రిన్సిపాల్ మౌనిక ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, అక్టోబర్ 2)**

మద్రిపూడి పోలీస్ స్టేషన్లో గాంధీ జయంతి సందర్భంగా ఎస్ఐ రమేష్ బాబు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జయంతి ఘనమైన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, అక్టోబర్ 2)**

మండలంలోని స్థానిక నటరాజ్ సెంటర్ కూడలిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో దోర్నాల మండలం వైసిపి కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ విగ్రహానికి మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, గుమ్మ యల్లేష్, లాలు నాయక్, రావిక్రింది సుబ్బారావు, మాండ్ల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి మాగుంటను కలిసిన ఏకేయూ విసి ప్రొఫెసర్ మూర్తి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)**

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డిని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి బుధవారం ఉదయం పూర్వకంగా కలిశారు. ఇటీవల ఎంపి మాగుంటకు కేంద్ర ప్రభుత్వం కేంద్ర గృహ నిర్మాణ సంస్థ కమిటీలో సభ్యునిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేయడం కోసం విసి ప్రొఫెసర్ మూర్తి ఒంగోలు నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న ఎంపి కార్యాలయానికి వెళ్లి ఆయన్ను కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డితో కాసేపు ప్రశాంతంగా ముచ్చటించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని గతంలో ఎంపి మాగుంట ఒక పర్యాయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంలో మరికొంత శ్రద్ధ కనబరచి నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని విసి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# గ్రామ స్వరాజ్య స్థాపనే మహాత్ముని ప్రధాన ధ్యేయం

ఏకేయూ ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 2)**

గ్రామ స్వరాజ్య స్థాపనే మహాత్మా గాంధీ ప్రధాన ధ్యేయమని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. గాంధీ జయంతి వేడుకలను పురష్కరించుకొని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రాంగణంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా వి.సి. ప్రొఫెసర్ మూర్తి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలా మణి సిడిసి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర తదితరులు మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అనేక త్యాగాలు చేసిన యోధుడుగా గాంధీ గుర్తింపును పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ గాంధీజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.